# మనజనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి...

తెలుగు దినపత్రిక

సంపుటి : 6 | సంచిక : 181 | పేజీలు : 8 | వెల : రూ.2/- సోమవారం 27 జులై 2026 | వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


# దేశ భవిష్యత్‌కు యువశక్తే పునాది


## - జై జవాన్ - జై కిసాన్ -జై యువ అని నినదించండి

● లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తి వయస్సు 21 ఏండ్లకు తగ్గించాలి ● తీర్మానాన్ని ఉభయ సభల్లో అమోదించి కేంద్రానికి పంపిస్తాం ● ఢిల్లీ ఉద్యమ బాధిత కుటుంబాలకు సాయం అందించాలి : జాతీయ మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,మన జనప్రగతి జూలై 26:** యువశక్తే దేశ భవిష్యత్‌కు పునాదిగా నిలుస్తుందని, అందుకే 'జై జవాన్ – జై కిసాన్ – జై యువ' అని నినదించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్ నిర్మాణంలో యువతను మరింత భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తుల కనిష్ఠ వయోపరిమితి ని 25 ఏండ్ల నుంచి 21 ఏండ్లకు తగ్గించేలా రాజ్యాంగ సవరణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. జాతీయ మీడియా ప్రతినిధులు ఆదివారం హైద రాబాద్‌లో ఆయనను కలిసిన సందర్భంలో పలు విషయాల పై స్పందించారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో నాయకత్వ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్న యువతకు, అదేస్థాయిలో రాజకీయ వ్యవస్థలోనూ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇటీవల నిర్వహించిన సీబీఎస్‌ఈ, నీట్, నెట్ తదితర జాతీయ స్థాయి పరీక్షల మిగతా2లో...

# వీర జవాన్ల త్యాగం ఎప్పటికీ స్ఫూర్తిదాయకం: ప్రధాని మోడీ



**హైదరాబాద్,మన జనప్రగతి జూలై 26:**కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్లకు ఘన నివాళులర్పించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో ప్రధాని మోడీ స్పందించారు. "కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా భారతదేశాన్ని రక్షించడంలో మన వీర సైనికులు చూపిన అసాధారణ ధైర్యసాహసాలకు, అంకితభావానికి దేశం యావత్తూ కృతజ్ఞతలు తెలుపుతోంది. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోనూ మిగతా2లో...

# కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషి బాధ్యతల స్వీకారం



**న్యూఢిల్లీ,మన జనప్రగతి జూలై 26:** కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. నీట్ పేపర్ లీక్ కు వ్యతిరేకంగా 36 రోజులుగా విద్యార్థుల చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ శనివారం కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామా చేసిన కాసేపట్లోనే ప్రహ్లాద్ జోషికి ఈ శాఖను అప్పగించారు. ఆదివారం బాధ్యతలు మిగతా2లో...



# బాలకృష్ణను పరామర్శించిన బాబు..

**హైదరాబాద్,మన జనప్రగతి జూలై 26:** నగరంలోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ (ఎఐజి) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రముఖ నటుడు, హిందూపురం ఎంఎల్‌ఎ నందమూరి బాలకృష్ణను ఏపి సిఎం చంద్రబాబు ఆదివారం పరామర్శించారు. గత వారం సినిమా షూటింగ్‌లో గాయపడిన బాలకృష్ణకు మిగతా2లో...

# కొమురవెల్లిలో రైల్వే హాల్ట్ స్టేషన్

● ప్రారంభించిన కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి ● వచ్చే ఏడాది కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ప్రారంభం ● ట్రిపుల్‌ఆర్‌పై త్వరలోనే మోడీ శుభవార్త ● హాజరైన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు





# సర్ ఫారం తిరిగివ్వకుంటే ఓటు గల్లంతే!

ఎన్యూమరేషన్ పత్రాల పూరింపులో ఇక్కట్లు

కొనసాగుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియ

శాశ్వత వలస, మరణించిన వారి ఓట్ల తొలగింపు

ఆగస్టు 3లోగా పూర్తి చేసేందుకు ఈసీ కసరత్తు



**హైదరాబాద్,మన జనప్రగతి జూలై 26:** ఎన్యూమరేషన్ ఫారాలు పూరించి ఎన్నికల సంఘం నియమించిన బూత్ లెవల్ అధికారులకు (బీఎల్‌ఓ) తిరిగివ్వకుంటే ఓటు గల్లంతు కానుంది. ఈ క్రమంలో ఎన్నికల సంఘం ఫారాల పూరింపును కొంత సడలించింది. వివరాలు నింపేందుకు ఏవైనా సమస్యలున్నట్లయితే కేవలం మూడో మిగతా2లో...



# ఆదిలాబాద్ ఎయిర్‌ఫీల్డ్‌కు గ్రీన్ సిగ్నల్

రూ.2,278.14 కోట్లతో 2,009.23 ఎకరాల్లో ఏర్పాటు :

ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్,మన జనప్రగతి జూలై 26:** ఉత్తర తెలంగాణకు గేమ్‌చేంజర్‌గా మారనున్న ఆదిలాబాద్ జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్‌కు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా పరమైన అనుమతి ఇచ్చిందని రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రూ.2,278.14 కోట్లతో నిర్మించనున్న ఎయిర్‌ఫీల్డ్‌కు అవసరమైన 2,009.23 ఎకరాల భూమిని సేకరించనున్నట్టు పేర్కొన్నారు. ఇందులో 1,609.23 ఎకరాలు భారత వైమానిక దళం (ఐఏఎఫ్) అవసరాల కోసం, 400 ఎకరాలు సివిల్ ఏవియేషన్ ఎన్‌క్లేవ్, ఎంఆర్‌ఓ కార్గో టెర్మినల్, హ్యాంగర్లు, భవిష్యత్ విస్తరణ అవసరాల కోసం కేటాయించనున్నట్టు మిగతా2లో...

# రానున్న 3 రోజుల్లో తెలంగాణలో విస్తారంగా వర్షాలు..



**హైదరాబాద్,మన జనప్రగతి జూలై 26:** వాయవ్య బంగాళాఖాతం దానికి ఆనుకొని ఉన్న ఉత్తర ఒడిశా–పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాలపై ఏర్పడిన అల్పపీడనం ఆదివారం వాయుగుండంగా మారిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల మిగతా2లో...




# ఇది ఆరంభమే...

ఈ పోరాటం ఇక్కడితో ఆగిపోదు

బొద్దింకలు శాంతియుతంగా ఉద్యమించాయి

అండగా ఉన్న వారందరికీ ధన్యవాదాలు : సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే

# ఆరోగ్య రంగానికి ప్రధాని మోడీ పెద్దపీట: రాంచందర్ రావు



**హైదరాబాద్,మన జనప్రగతి జూలై 26:**ఆరోగ్య రంగానికి ప్రధాని నరేంద్ర మోడీ పెద్ద పీట వేశారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. వైద్యులు సమాజానికి అందిస్తున్న సేవలు అమూల్యమైనవని, రోగికి చేసే వైద్యం ఒక వ్యక్తికే కాకుండా సమాజానికి, దేశానికి చేసే సేవగా భావించాలని ఆయన తెలిపారు. బిజెపి డాక్టర్స్ సెల్ మిగతా2లో...

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
27- 07 - 2026

# దేశ భవిష్యత్‌కు యువశక్తే పునాది

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహణలో తలెత్తిన సమస్యలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు, వారి కుటుంబాల ప్రయోజ నాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆందోళనల సందర్భంగా నమోదైన కేసులను సమీక్షించడంతో పాటు నష్టపోయిన కుటుంబాలకు అవసరమైన సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. నేటి యువత 21 ఏండ్ల వయస్సులోనే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా సేవలందిస్తోందని, స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా బాధ్యతలు నిర్వహిస్తోందన్నారు. ప్రపంచస్థాయి సంస్థలకు సైతం నాయకత్వం వహిస్తోందని వెల్లడించారు. సాంకేతిక, పరిపాలనా, వ్యాపార రంగాల్లో తమ ప్రతిభను చాటుతున్న యువతకు చట్టసభల్లోనూ తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. 61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కు వయస్సును 21 నుంచి 18 ఏండ్లకు తగ్గించిన విషయాన్ని, 73వ, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే కనిష్ఠ వయస్సును 21 ఏండ్లకు సవరించిన విషయాన్ని సీఎం ప్రస్తావించారు. అదే స్ఫూర్తితో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే కనిష్ఠ వయస్సును 25 నుంచి 21 ఏండ్లకు, శాసనమండలి, రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసే కనిష్ఠ వయస్సును 30 నుంచి 25 ఏండ్లకు తగ్గించాలని ప్రతిపాదించారు. ఈ అంశంపై సమగ్ర చర్చ నిర్వహించేందుకు ఆగస్టు నెలలో తెలంగాణ శాసనసభ, శాసనమండలి సంయుక్త సమావేశాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. అన్ని రాజకీయ పక్షాల అభిప్రాయాలను స్వీకరించిన అనంతరం పోటీ వయోపరిమితి తగ్గింపును కోరుతూ అధికారిక తీర్మానాన్ని ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన, పార్లమెంట్ సీట్ల పెంపుదల, మహిళా రిజర్వేషన్ వంటి అంశాలతో పాటు ఎన్నికల్లో పోటీ చేసే కనిష్ఠ వయోపరిమితి తగ్గింపు అంశాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో యువత పాత్రను మరింత విస్తరించడం దేశ భవిష్యత్‌కు అవసరమని ఆయన తెలిపారు.

# కొమురవెల్లిలో రైల్వే హాల్ట్ స్టేషన్

**కొమురవెల్లి, మన జనప్రగతి జూలై 26:**తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి మోడీ ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తున్నదని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి తెలిపారు. ఆదివారం కొమురవెల్లి పుణ్యక్షేత్రంలో రైల్వే హాల్ట్ స్టేషన్‌ను కిషన్‌రెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఇది ఒక చారిత్రాత్మకమైన ఘట్టమన్నా రు. రెండేండ్లలో ఈ స్టేషన్‌ను నిర్మించి స్వామి వారి సన్నిధిలో భక్తులకు అంకితం చేస్తున్నామని.. దూర ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనా నికి వచ్చే వారికి ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. హైదరాబాద్ నుంచి కేవలం రూ.20తో ఇక్కడికి రావచ్చన్నారు. ప్రస్తుతం డీజిల్‌తో నడుస్తున్న ఈ లైన్‌ను త్వరలోనే రూ.300 కోట్లతో విద్యుద్దీకరిస్తామన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 31తేదీ లోగా సిరిసిల్లకు రైలు ప్రారంభిస్తా మన్నారు. వచ్చే ఏడాది వేములవాడ, 2029లోగా కొత్తపల్లి వరకు ఈ రైల్వేలైన్ పనులు పూర్తి చేస్తామన్నారు.

హైదరా బాద్ నుంచి యాదాద్రి వరకు రూ.500 కోట్లతో నిర్మించ బోయే ఎంఎంటీఎస్ రైలుకు రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేసి ఇవ్వాల న్నారు. రూ.3500 కోట్లతో పాండురం గాపురం, భద్రాచలం పనులు పూర్తి చేయబోతున్నా మని, తెలంగాణలో ఏకకాలంలో 40 రైల్వే స్టేషన్ల అభివృద్ధి జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఐదు వందేభారత్ ట్రైన్లను తెలంగాణకు ఇచ్చిందన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందనీ.. వచ్చే ఏడాది దాన్ని ప్రారం భించుకోబోతున్నామన్నారు రూ.5 లక్షల కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు బుల్లెట్ ట్రైన్ల ద్వారా జరుగుతోందని.. తెలంగాణ అభివృద్ధిలో బుల్లెట్ ట్రైన్లు గేమ్ చేంజర్ కాబోతు న్నాయన్నారు. ట్రిపుల్ ఆర్కు సంబంధించి త్వరలోనే మోడీ శుభవార్త అందిస్తారన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. లక్షలాది మంది మల్లన్న భక్తులు అనేక ఏండ్లుగా రైల్వే స్టేషన్ కావాలని కోరిన ట్లు తెలిపారు.

ప్రభు త్వం వారి కోరికను నెరవేర్చిం దన్నారు. అంతకుముందు కొము రవెల్లి మల్లన్న ఆల యాన్ని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీలు మాధవనేని రఘునందన్‌రావు, చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగా మ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు పింగళి శ్రీపాల్ రెడ్డి, అంజిరెడ్డి, రాజ్యసభ సభ్యులు కే.లక్ష్మణ్ దర్శించుకున్నారు. ఆలయ అధికా రులు, అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.

# సర్ ఫారం తిరిగివ్వకుంటే ఓటు గల్లంతే!

(మొదటి పేజీ తరువాయి)

కాలంలో ప్రస్తుత చిరునామా రాసి ఇవ్వాలని సూచిస్తోంది. అసంపూర్తి వివరాలకు సంబంధించి ఎన్నికల సంఘం ఇచ్చే నోటీసుకు నిర్దేశించిన ఏదేని ఐడీ కార్డుతో బదులివ్వడం ద్వారా ఓటు హక్కును ఇక్కడే ఉంచుకునే అవకాశం ఉంటుంది. వివరాలను నింపలేక ఎన్యూమరేషన్ ఫారాలు పూరించి ఎన్నికల సంఘం నియమించిన బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓ) తిరిగివ్వకుంటే ఓటు గల్లంతు కానుంది. ఈ క్రమంలో ఎన్నికల సంఘం ఫారాల పూరింపును కొంత సడలించింది. వివరాలు నింపేందుకు ఏవైనా సమస్యలున్నట్లయితే కేవలం మూడో కాలంలో ప్రస్తుత చిరునామా రాసి ఇవ్వాలని సూచిస్తోంది. అసంపూర్తి వివరాలకు సంబంధించి ఎన్నికల సంఘం ఇచ్చే నోటీసుకు నిర్దేశించిన ఏదేని ఐడీ కార్డుతో బదులివ్వడం ద్వారా ఓటు హక్కును ఇక్కడే ఉంచుకునే అవకాశం ఉంటుంది. వివరాలను నింపలేక ఎన్యూమరేషన్ ఫారాన్ని ఇంట్లోనే ఉంచుకుంటే మాత్రం ఓటు రద్దవుతుందనే విషయాన్ని అధికారులు గుర్తుచేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓటరు నమోదు పత్రాలు నింపడానికి సహాయ పడేందుకు ఎన్నికల సంఘం కొత్తగా మరిన్ని హెల్ప్‌లైన్లను ఏర్పాటు చేసింది. **బీఎల్ఓల ఇక్కట్లు....** ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో బాగంగా పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ పత్రాలను తిరిగి సేకరించేందుకు పలుచోట్ల బీఎల్ఓలు అవస్థలు పడుతున్నారు. చిరునామాలు మారడం, పట్టణాల్లో ఓటు హక్కు ఉన్నవారికి గ్రామాల్లోనూ ఉండడం వంటి కారణాలతో ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఆరా తీస్తున్నా, కొందరి ఓటర్ల ఆచూకీ లభించడం లేదు. రెండు ప్రాంతాల్లో ఓట్లు ఉన్నవారు పట్టణాల్లో ఓటును వదిలిం చుకోవాలని చూస్తున్నారు. ఇప్పటికే వారు స్వగ్రా మాల్లో ఎన్యూమరేషన్ పత్రాలను తీసుకున్నారు. దీంతో వారు తిరిగి బీఎల్‌ఓలకు పత్రాలను సమర్పించడం లేదు. మృతులు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి ఓట్లను తొలగిస్తున్నారు. గ్రామాలను వదిలి వెళ్లిన జాబితాను ప్రత్యేకంగా తయారు చేస్తున్నారు. అందుబాటులో లేని ఇంటి ఓనర్లను ఫోన్లో సంప్రదిస్తున్నారు. కొంతమంది సమయం ఉంది కదా! అని దాట వేస్తుండగా, మరికొందరి ఫోన్లు పని చేయక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో పక్కింటి వారితో మాట్లాడి స్థానికంగా ఉండటం లేదని వివరాలు నమోదు చేసుకుం టున్నారు. ఆగస్టు 3తో గడువు ముగుస్తుండటంతో అధికార యంత్రాంగం పూర్తిగా సర్ ప్రక్రియపైనే దృష్టి పెట్టింది. **తేల్చుకోని డబుల్ ఓటర్లు** హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో నివసిస్తున్న వారిలో కొంతమందికి గ్రామాల్లోనూ ఓట్లున్నాయి. అక్కడే ఉంచుకోవాలా? ఇక్కడ కొనసాగించాలా? అనే మీమాంసలో ఉన్నారు. గ్రామాల్లో భూములు, ఇండ్లు ఉన్నవారు అక్కడి జాబితాల్లోనే పేర్లు ఉంచేందుకు ఆసక్తి చూపిస్తున్నట్టు సమాచారం. వీరందరికీ నగరంలో ఎన్యూమరేషన్ ఫారాలు అందించగా తిరిగి అప్పగించాలని కోరుతున్నప్పటీ పట్టించుకోవట్లేదు. సంబంధిత బీఎల్‌వోలకు అప్పగించి ఎక్కడ నమోదు చేసుకున్నారో చెబితే ఆ విషయాన్ని 'సర్'లో నమోదు చేస్తామని ఎన్నికల సంఘం చెబుతున్నా పట్టించుకోవడం లేదు. ఫలితంగా ఫారాల అందజేత కార్యక్రమం నగరాల్లో మందకొడిగా సాగుతోంది. **బూత్‌ల వారీగా డిజిటలైజేషన్...** రాష్ట్ర వ్యాప్తంగా బూత్‌ల వారీగా బీఎల్‌ఓలు ఓటర్లకు సంబంధించిన వివరాలను డిజిటలైజ్ చేస్తున్నారు. ప్రతి రోజు తమకందిన ఎన్యూమరేషన్ ఫారాలను నమోదు ఎన్నికల సంఘం వెబ్‌సైట్లో నమోదు చేసి వివరాలను పై అధికారులకు నివేదిస్తున్నారు. అందుబాటులో లేని, ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన, మృతిచెందిన వారి వివరాలను పొందుపర్చి, తొలగింపు జాబితాలో చేరుస్తున్నారు. ఓటర్లు పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను సకాలంలో తిరిగి సమర్పించకపోవడంతో డిజిటలైజేషన్ ప్రక్రియ మందకొడిగా సాగుతోంది.

# ఎపిలో రోజురోజుకూ పెరుగుతున్న కరోనా కేసులు..

**హైదరాబాద్,మన జనప్రగతి జూలై 26:**ఎపిలో కరోనా వైరస్ పాజిటివ్ కేసులు రోజు రోజుకూ ఎక్కువవుతున్నాయి. ఇప్పటి వరకూ అందని అధికారిక లెక్కల ప్రకారమే 39 కేసులు నమోదయ్యాయి. అయితే అనధికారికంగా మరికొన్ని కేసులుండవచ్చు. ఎపిలో రోజురోజుకు పెరుగుతున్న కరోనా కేసులు పెరుగుతుండటంతో జనంలో ఆందోళన వ్యక్తమవుతుంది. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా మరో ఏడు కరోనా కేసులు నమోదు కావడంతో కరో నా వైరస్ వేగంగా విస్తరిస్తుందని వైద్య నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు.అయితే ఈ వేరియంట్ అంత ప్రమాదకరం కాదని, భయపడా ల్సిన అవసరం లేదని, అనవసర ఆందోళన చెందవద్దని సూచిస్తున్నారు. ఒమిక్రాన్ వేరియంట్ వైరస్ కావడంతో జలుబు, దగ్గు, జ్వరం, గొంతు నొప్పితో బాధపడుతున్నారు. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి కోవిడ్ పరీక్షలు చేయించుకోవాలని వైద్య నిపుణులు సూచి స్తున్నారు. ఇక కరోనా వైరస్ వ్యాప్తితో ప్రభుత్వం




అప్రమత్తమయింది. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కోవిడ్ ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేశారు. అయితే చాలా మంది ఇన్ పేషెంట్లుగా చేరడం లేదని, హోం ఐసొలేషన్ లో చికిత్స పొందుతున్నారని వైద్యులు చెబుతున్నారు. ఈ వేరియంట్ అంత ప్రమాదకరం కాదని అంటున్నారు. మృతి చెందిన నలుగురు దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వారేనని అన్నారు. అయితే దీర్ఘకాలిక రోగులున్న వారు మాత్రం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చలికాలం కావడంతో వైరస్ వేగంగా విజృంభించడానికి అవకాశాలను కొట్టి పారేయలేమని వైద్య నిపుణులు చెబుతున్నారు. అందుకే బయటకు వెళ్లినప్పుడు విధిగా మాస్క్ లను ధరించాలని, బయట నుంచి వచ్చిన తర్వా త చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచిస్తున్నారు.

## వీర జవాన్ల త్యాగం ఎప్పటికీ స్ఫూర్తిదాయకం: ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

వారు ప్రదర్శించిన సాహసం ప్రతి భారతీయుడికి గర్వకారణం. వారి అచంచలమైన దేశభక్తి, కర్తవ్యనిష్ఠ భావితరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుంది" అని ప్రధాని పేర్కొన్నారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషి బాధ్యతల స్వీకారం

(మొదటి పేజీ తరువాయి)

స్వీకరించిన అనంతరం ప్రహ్లాద్ జోషి సోషల్ మీడియాలో స్పందించారు. 'కేంద్ర విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాను. నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ప్రధాని మోడీకి కృతజ్ఞతలు. వినయంతో, కర్తవ్య నిష్టతో ఈ బాధ్యతను స్వీకరిస్తున్నాను' అని పేర్కొన్నారు. కర్నా టకకు చెందిన ప్రహ్లాద్ జోషి ధార్వాడ్ లోక్‌సభ స్థానం నుంచి ఐదుసార్లు ఎంపీగా గెలుపొందారు. గతంలో పార్లమెంటరీ వ్యవహారాలు, బొగ్గు, గనుల శాఖల మంత్రిగా పనిచేశారు. ప్రస్తుతం వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ శాఖ పునరుత్పాదక ఇంధన శాఖల మంత్రిగా ఉన్నారు. ఇక నుంచి విద్యా శాఖ అదనపు బాధ్యతలను కూడా నిర్వర్తించనున్నారు.

## బాలకృష్ణను పరామర్శించిన బాబు..

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల మోకాలికి విజయవంతంగా శస్త్రచికిత్స జరిగిన విషయం విదితమే. ఈ సందర్భంగా చంద్రబాబు తన బావమరిది అయిన బాలకృష్ణ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన ఎంత వేగంగా కోలుకుంటున్నదీ వాకబు చేశారు.అనంతరం వైద్యులతో ప్రత్యేకంగా మాట్లాడి బాలకృష్ణకు అందిస్తున్న చికిత్స, తదుపరి పునరావాస ప్రణాళికల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం బాలకృష్ణ ఆరోగ్యం నిలకడగా ఉందని, నిపుణుల బృందం పర్య వేక్షణలో ఉన్నారని పేర్కొన్నాయి. మరికొన్ని రోజుల పాటు విశ్రాంతి అవసరమని వైద్య బృందం స్పష్టం చేసిం ది. వైద్యుల సూచనల మేరకు త్వరలోనే బాలకృష్ణ డిశ్చార్జ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. సంపూర్ణ ఆరోగ్యంతో బాల కృష్ణ తిరిగి ఇంటికి చేరుకోవాలని, మళ్లీ ఎప్పటి లాగే షూటిం గ్‌లలోనూ, ప్రజా సేవలోనూ వేగంగా పాల్గొనాలని అభిమానులు సామాజిక మాధ్య మాల వేదికగా ఆకాంక్షిస్తున్నారు.

## ఆదిలాబాద్ ఎయిర్‌ఫీల్డ్‌కు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. రహదారుల మళ్లింపు, 765 కేవీ హైటెన్షన్ విద్యుత్ లైన్ల తరలింపు, వాగుల మళ్లింపు, మిషన్ భగీరథ తాగునీటి పైప్‌లైన్ల మార్పు, విద్యుత్ స్తంభాల తొలగింపు వంటి అన్ని అనుబంధ పనులకు అవసరమైన నిధులను కూడా పరిపాలనా అనుమతిలో భాగంగా కేటాయించినట్టు తెలిపారు. భారత వైమానిక దళం, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా అభివృద్ధి చేయనున్న ఈ ఎయిర్‌ఫీల్డ్ వల్ల ఉత్తర తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడులు, కార్గో రవాణా, పర్యాటకం, రక్షణ రంగాలకు ఊతం లభించడంతో పాటు వేలాది మంది యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని అన్నారు. భూసేకరణతో పాటు రహదారులు, విద్యుత్ లైన్లు, ఇతర మౌలిక వసతుల మార్పిడి పనులను ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించినట్టు వెంకటరెడ్డి తెలిపారు.

## రానున్న 3 రోజుల్లో తెలంగాణలో విస్తారంగా వర్షాలు..

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. ఇది రాబోయే 24 గంటల్లో తీవ్ర వాయుగుండంగా బలపడే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. ఈ వాయుగుండం సోమవారం పారాదీప్-సాగర్ ద్వీపాల మధ్య ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాలను దాటుతుందని వెల్లడించింది.

దీని ప్రభావంతో 31వరకు రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, పిడుగులతోపాటు కూడిన వర్షాలు కురుస్తాయని వివరించింది. కాగా, జూలైలో రాష్ట్రంలో 43% లోటు వర్షపాతం నమోదైనట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొన్నది. సాధారణ సగటు వర్షపాతం 227.4 మి.మీ కురువాల్సి ఉండగా, 109.7 మి.మీ కురిసిందని తెలిపింది.

## ఇది ఆరంభమే...

**న్యూఢిల్లీ, మన జనప్రగతి జూలై 26:** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంతో న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద 'కాక్రోచ్ జనతా పార్టీ'(సీజేపీ)గత 37 రోజులుగా నిర్వహిస్తున్న దీక్షను విరమించింది. అనంతరం సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఆదివారం ఉదయం ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. తనకు టైఫాయిడ్ సోకడంతో పాటు జ్వరం 101 డిగ్రీలకు చేరడంతో చివరిరోజు నిరసనకారులను వ్యక్తిగతంగా కలువలేకపోయానని, ఇందుకు క్షమించాలని కోరారు.దేశం కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకూ, మద్దతుదారులకూ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విమర్శల వల్లే మరింత మెరుగయ్యామని, ఇది ఆరంభం మాత్రమేనని, సీజేపీ ప్రయాణం ముందుకు సాగుతుందన్నారు. సీజేపీ ముఖ్యప్రతినిధి సౌరవ్ దాస్ మాట్లాడుతూ ఢిల్లీతో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో విద్యార్థులపై ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించేందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపిందన్నారు.

## ఆరోగ్య రంగానికి ప్రధాని మోడీ పెద్దపీట: రాంచందర్ రావు

(మొదటి పేజీ తరువాయి)

ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, జాతీయ భావంతోనే దేశాభివృద్ధి సాధ్యం అని ఆయన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలను కేటాయిస్తోందని ఆయన చెప్పారు. జిల్లా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, బస్తీ దవాఖానాలలో అవసరమైన మందులు, పరికరాలు, సిబ్బంది జీతాల వరకు మెజారిటీ నిధులను కేంద్రమే అందిస్తోందని ఆయన తెలిపారు. కోవిడ్ సమయంలో భారత్ బయోటెక్ స్వదేశీ వ్యాక్సిన్ రూపొందించడానికి ప్రధాని మోడీ అందించిన ప్రోత్సాహమే కారణమని కొనియాడారు. స్వచ్ఛ భారత్ పరిసరాల పరిశుభ్రతకే కాక 'స్వస్థ్ భారత్' సాధనకు పునాదిగా నిలిచిందని తెలిపారు. ఖేలో ఇండియా, అంతర్జాతీయ యోగా దినోత్సవం ద్వారా ప్రతి ఒక్కరిలో ఆరోగ్యంపై అవగాహన పెరిగిందన్నారు. సోషల్ మీడియా (వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్)లో వచ్చే అనధికారిక వైద్య సలహాలు, చిట్కాలను నమ్మి ఆరోగ్యం పాడు చేసుకోవద్దని, తప్పని సరిగా అర్హులైన డాక్టర్ల సలహాలు మాత్రమే పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. **కార్గిల్ యోధుల త్యాగాలు స్మరణీయం:** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా దేశ సరిహద్దులను కాపాడేందుకు ప్రాణ త్యాగం చేసిన అమర వీరులకు ఆయన ఘన నివాళులర్పించారు. అంతకు ముందు ఆయన పరేడ్ గ్రౌండ్ ఆవరణలోని స్థూపం వద్ద కార్గిల్ యోధులకు నివాళి అర్పించారు. యువతలో జాతీయ భావం పెంపొందాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. రాష్ట్రీయతతోనే దేశ ప్రగతి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఇజ్రాయెల్ వంటి చిన్న దేశాలు శత్రువుల మధ్య ఉన్నప్పటికీ, జాతీయ భావం, పక్కా పరిశోధనలు, సైనిక శిక్షణ, అధునాతన వైద్య విధానాల వల్ల ప్రపంచంలోనే శక్తివంతంగా ఎదిగాయని గుర్తు చేశారు. సోషలిజం, కమ్యూనిజం, క్యాపిటలిజం కంటే 'నేషనలిజం' (రాష్ట్రీయత) ద్వారానే దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని రాంచందర్ రావు తెలిపారు. సమాజ ఆరోగ్య రక్షణలో భాగస్వాముల వుతున్న వైద్యులందరికీ రాశీచందర్ రావు ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్రం సుభిక్ష కోసం వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు వరుణ జపం



**వేంపల్లె మన జనప్రగతి జూలై 26:–** రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని శ్రీయుత కమీషనర్,దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఉత్తర్వుల మేరకు ఆదివారం గండి క్షేత్రం పాపాగ్ని నది తీరాన ఉదయం 9 గంటల నుండి పుణ్యా వచనం, విశ్వక్సేన ఆరాధన తో కార్యక్రమం ప్రారంభించారు. ఆలయ ప్రధాన అర్చకులు, వేద పండితులు వేద మంత్ర ఉచ్చారణలతో భక్తి శ్రద్ధలతో జపం నిర్వహించారు. రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని పశుపక్షాదులు ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షిస్తూ ఈ ప్రత్యేక వరణ జపం నిర్వహించినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ సి విశ్వనాథ్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి. ప్రధాన అర్చకులు కేసరి స్వామి. ముఖ్య అర్చకులు గోపాల ఆచార్యులు. వేద పండితులు రామ్మోహన్ శర్మ. రఘు స్వామి ఆలయ సిబ్బంది పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు వరుణ దేవునీ అనుగ్రహంతో రాష్ట్రము సస్యశ్యామలంగా మారాలని భక్తులు ప్రార్థించారు.

# వర్షాలు కురవాలని బీరప్ప స్వామికి ప్రత్యేక పూజలు



**దేవనకొండ మన జనప్రగతి జూలై 26:–**దేవనకొండ మండలంలోని పి.కోటకొండ గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని కోరుతూ శనివారం గ్రామస్తులు బీరప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గురవయ్య డోలు వాయిద్యాలతో భక్తులు నృత్య ప్రదర్శనలు చేస్తూ ఊరేగింపుగా గ్రామ దేవాలయాలకు చేరుకుని అభిషేకాలు నిర్వహించారు. అనంతరం బీరప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.కురువల గురువు బసవరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, రైతుల కష్టాలు తొలగాలని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన వాల్మీకి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ

**- ఆరు మండలాల సమస్యలను వివరించి పరిష్కారం కోరిన బొజ్జమ్మ**



**దేవనకొండ మన జనప్రగతి జూలై 26:–**కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరి మండల కేంద్రంలో నిర్వహించిన 'సంజీవని' వైద్య కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ప్రజా సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల విస్తరణ, అభివృద్ధి కార్యక్రమాల అమలు తదితర అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించారు.అలాగే ఆలూరు నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలకు సంబంధించిన ప్రజా సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని బొజ్జమ్మ విజ్ఞప్తి చేశారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తక్కువ ధరకు బంగారం పేరుతో రూ.6.50 లక్షల మోసం..!

**● నకిలీ బంగారంతో కేడీ అరెస్ట్**



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూలై 26:–** తక్కువ ధరకు బంగారం ఇప్పిస్తానని నమ్మించి రూ.6.50 లక్షలు కాజేసిన నిందితుడిని ప్రొద్దుటూరు పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఏఎస్పీ విభూ కృష్ణా ఐపీఎస్ తెలిపారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.ప్రొద్దుటూరుకు చెందిన రవికుమార్‌కు లక్ష రూపాయలకే 100 గ్రాముల బంగారం తయారు చేసి ఇస్తానని నిందితుడు కన్నయ్య అలియాస్ ప్రసాద్ నమ్మబలికాడు. అనంతరం నకిలీ బంగారు కడ్డీని ఇచ్చి రూ.6.50 లక్షలు తీసుకుని పరారయ్యాడని తెలిపారు. డబ్బులు తిరిగి అడిగిన బాధితుడిని బెదిరించినట్లు చెప్పారు.బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్సై మధుసూదన్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, వాసవి సర్కిల్ సమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 100 గ్రాముల నకిలీ బంగారు కడ్డీ, ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిందితుడిపై బి ఎన్ ఎస్ సెక్షన్ 318(4) కింద కేసు నమోదు చేసి, మరింత విచారణ కొనసాగిస్తున్నట్లు ఏఎస్పీ విభూ కృష్ణా తెలిపారు.

# మంత్రి నారాయణతో బై దేశీ ప్రతినిధుల భేటీ



**నెల్లూరు మన జనప్రగతి 26:–** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్" లక్ష్య సాధనలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలను సూక్ష్మ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రతిపాదించిన ప్రాసెసింగ్ & ప్యాకేజింగ్ సెంటర్ల ఏర్పాటుపై రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణతో బై దేశీ ప్రతినిధులు, మెప్మా అధికారులు ఆదివారం సమావేశమయ్యారు.చింతారెడ్డి పాలెం లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో కమీషనర్ నందన్ ,మెప్మా నెల్లూరు ప్రాజెక్టు డైరెక్టర్ ఎం. కిరణ్ కుమార్, మెప్మా అధికారులు ఎల్‌హెచ్ బి. సుధాకర్, ఐబీ అంకయ్య, ఏఓ సుధాకర్, టీఈ (మార్కెటింగ్) కాంతయ్యతో పాటు బై దేశీ ప్రతినిధులు హర్ష రెడ్డి, కార్తీక్ పత్తిపాటి, షణ్మిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా బై దేశీ ప్రతినిధులు మాట్లాడుతూ ఎస్+ మహిళలు కేవలం ఉత్పత్తులు తయారు చేయడానికే పరిమితం కాకుండా ప్రాసెసింగ్, బ్రాండింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్, మార్కెట్ లింకేజీల ద్వారా స్వయం ఉపాధి పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ఈ నమూనాను రూపొందించినట్లు మంత్రికి వివరించారు. 'హాబౌ్‌యూవీ' బ్రాండ్ కింద నాణ్యమైన ఉత్పత్తులను రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా మార్కెట్ చేయడం ద్వారా మహిళలకు స్థిరమైన ఆదాయం, రైతులకు మెరుగైన ధరలు, స్థానిక ఉత్పత్తులకు విలువ ఆధారిత మార్కెట్‌ను కల్పించవచ్చని తెలిపారు.పైలట్ ప్రాజెక్టుగా నెల్లూరు, గుంటూరు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ప్రాసెసింగ్ & ప్యాకేజింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి, అనంతరం రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరించే కార్యాచరణను కూడా మంత్రికి వివరించారు. ఈ ప్రాజెక్టు మహిళా సాధికారత, స్థానిక ఉపాధి కల్పన, విలువ ఆధారిత వ్యవసాయ ఉత్పత్తుల ప్రోత్సాహం, గ్రామీణ ఆర్థికాభివృద్ధికి దోహదపడటంతో పాటు "ఆత్మనిర్భర్ ఆంధ్రప్రదేశ్" లక్ష్య సాధనకు బలమైన మద్దతుగా నిలుస్తుందని పేర్కొన్నారు.ప్రతిపాదనలోని అంశాలను మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆసక్తిగా పరిశీలించి, ఎస్+ మహిళల ఆదాయాన్ని పెంచే విధంగా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఉన్న ఈ నమూనాపై అధికారులతో సానుకూలంగా చర్చించారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడే ఇటువంటి వినూత్న కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశం రాష్ట్రంలో మహిళల ఆర్థిక సాధికారత, గ్రామీణ పారిశ్రామిక అభివృద్ధి, అలాగే "ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త" లక్ష్య సాధన దిశగా కీలక ముందడుగుగా నిలిచిందని అధికారులు తెలిపారు.

# విద్యతోపాటు క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

**నారాయణ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలలో పట్టణ సీఐ శ్రీ రామ్**



**పులివెందుల టౌన్ మన జనప్రగతి జూలై 26:–** విద్యతోపాటు క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని నారాయణ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలలో పట్టణ సీఐ శ్రీ రామ్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీకర్ ఫంక్షన్ హాల్ నందు నారాయణ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే 2026 వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ సీఐ శ్రీరామ్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. క్రమశిక్షణ, లక్ష్యసాధన, కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో డీజీఎం జి. రామ్మోహన్ రెడ్డి, కోర్ డీన్ చంద్ర కిషోర్ , డీన్ కె. బాలవెంకట రెడ్డి , ప్రిన్సిపాల్ , డి.వి. సుమన్ పాల్గొని నూతన విద్యార్థులకు స్వాగతం పలికారు. కళాశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, పోటీ పరీక్షలలో విజయాలు సాధించే విధానాల గురించి వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు, వినోదాత్మక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థుల సమక్షంలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన కళాశాల అధ్యాపకులకు, సిబ్బంది కి నారాయణ యాజమాన్యం అభినందనలు తెలిపారు.

# లీజు వివాదం..హారిక గ్రానైట్స్‌పై ఆరోపణలు

**● లీజు గడువు ఉన్నా ఖాళీ చేయాలంటూ ఒత్తిడి ● బాడుగ చెల్లిస్తున్నా దౌర్జన్యమేనని ఆరోపణ ● ఎస్పీ జోక్యం చేసుకుని న్యాయం చేయాలని చిన్నరెడ్డి లక్ష్మీరెడ్డి విజ్ఞప్తి.**




**అన్నమయ్య బ్యూరో మన జనప్రగతి జులై 26:–**పుంగనూరు రోడ్డులోని హారిక గ్రానైట్స్‌ను రెండేళ్ల లీజు ఒప్పందంతో తీసుకున్నప్పటికీ, గడువు ముగియకముందే ఖాళీ చేయాలని యాజమాన్యం ఒత్తిడి చేస్తోందని కడపకు చెందిన చిన్నరెడ్డి లక్ష్మీరెడ్డి ఆరోపించారు.ఆదివారం మదనపల్లె ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ...నెలకు రూ.2.50 లక్షల బాడుగతో లీజు ఒప్పందం కుదుర్చుకున్నామని,ఇప్పటివరకు కేవలం ఎనిమిది నెలలే పూర్తయ్యాయని తెలిపారు.అయినప్పటికీ యాజమాన్యం ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తోందని, స్థానిక పెద్దల సమక్షంలో రాజీ ప్రయత్నాలు జరిగినా ఫలితం లేకపోవడంతో కోర్టును ఆశ్రయించగా తమకు అనుకూలంగా ఇంజంక్షన్ ఉత్తర్వులు జారీ అయ్యాయని చెప్పారు. అయినప్పటికీ కోర్టు ఆదేశాలను సైతం పట్టించుకోకుండా యాజమాన్యం వ్యవహరిస్తోందని ఆరోపించారు.శనివారం యాజమాన్యం అనుచరులతో కలిసి వచ్చి బలవంతంగా ఖాళీ చేయించే ప్రయత్నం చేసి, తన భర్త శ్రీనివాసులపై దాడి చేశారని ఆరోపించారు. తాము ప్రతినెలా బాడుగ చెల్లించిన ఆధారాలు ఉన్నాయని, ఫ్యాక్టరీలో రూ.1 కోటి విలువైన మెటీరియల్ ఉందని, బాడుగ చెల్లించలేదంటూ యాజమాన్యం తప్పుడు ప్రచారం చేస్తోందని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఘటనల తర్వాత కొంత సరుకు కనిపించడం లేదని కూడా అనుమానం వ్యక్తం చేశారు.హారిక గ్రానైట్స్ యాజమాన్యం నుంచి తమకు ప్రాణహాని ఉందని, ఈ వ్యవహారంపై జిల్లా ఎస్పీ సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు తమకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని లక్ష్మీరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి బీరంగి రేవతి పాల్గొన్నారు.

# "కార్గిల్ విజయ దినోత్సవం" పై అవగాహన/ న్యాయ విజ్ఞాన సదస్సు మరియు ర్యాలీ




**కడప మన జనప్రగతి జులై 26:–** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా డాక్టర్ సి.యామిని, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి మరియు ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు సూచనల మేరకు డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయ వాదులచే ఎర్రముక్కపల్లి సర్కిల్ నందు "కార్గిల్ విజయ దినోత్సవం" పై అవగాహన/న్యాయ విజ్ఞాన సదస్సు మరియు ర్యాలీ కార్యక్రమం" నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వినయ్ కుమార్ మాట్లాడుతూ 1999లో జరిగిన కార్గిల్ యుద్ధంలో భారత సైన్యం సాధించిన చారిత్రాత్మక విజయాన్ని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ఈ రోజును దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటాము. ఈ సంవత్సరం మనం 27వ కార్గిల్ విజయ దివస్ను జరుపుకుంటున్నాము. దేశ సరిహద్దుల్లో మన సైనికులు అప్రమత్తంగా కాపలా కాస్తూ మన భద్రతను కాపాడుతున్నారు. వారి త్యాగం వల్లే మనం ప్రశాంతంగా జీవించగలుగుతున్నాం. అయితే సేవలో ఉన్నప్పుడు లేదా పదవీ విరమణ అనంతరం వారికి, వారి కుటుంబ సభ్యులకు ఆస్తి, పెన్షన్, కుటుంబ, వారసత్వం, సంక్షేమ పథకాలు వంటి అనేక న్యాయపరమైన సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుంది.అలాంటి పరిస్థితుల్లో జాతీయ న్యాయ సేవా సంస్థ "వీర్ పరివార్ సహాయత యోజన 2025"లిను ప్రారంభించింది. ఈ పథకం ద్వారా సేవలో ఉన్న రక్షణ సిబ్బంది, మాజీ సైనికులు, వారి భార్యలు, పిల్లలు, తల్లిదండ్రులు మరియు ఇతర ఆధారిత కుటుంబ సభ్యులకు ఉచిత న్యాయ సేవలు అందించబడుతున్నాయి. ఈ సేవలు సైనిక్ బోర్డులతో అనుసంధానించిన లీగల్ సర్వీసెస్ క్లినిక్‌ల ద్వారా అందుబాటులో ఉంటాయి. ఈ పథకం ద్వారా:ఉచిత న్యాయ సలహా,కోర్టు కేసుల్లో న్యాయ సహాయం,పెన్షన్ మరియు సేవా వివాదాల పరిష్కారం,ఆస్తి, వారసత్వం, కుటుంబ వివాదాల పరిష్కారం,ప్రభుత్వ సంక్షేమ [illegible] మార్గదర్శకత్వం,మధ్యవర్తిత్వం ద్వారా వివాదాల సామరస్యపూర్వక పరిష్కారం వంటి సేవలు అందించబడుతున్నాయి. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, ఉచిత న్యాయ సహాయము మొదలు అంశాలపై అవగాహన కలిగించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకొని రావచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా శానిక్ వెల్ఫేర్ బోర్డు సభ్యులు, ఋణూూ స్టాఫ్ ఉదయ్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ వినయ్ కుమార్ మరియు అక్బర్ అలీ, ప్యానెల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
27- 07 - 2026

## ఏపీఎస్పీ 11వ బెటాలియన్‌లో ప్రగడ కోటయ్య జయంతి వేడుకలు



**సిద్ధవటం మన జనప్రగతి జూలై 26:**–మండలంలోని భాకరాపేట సమీపంలోని ఏపీఎస్పీ 11వ పోలీస్ బెటాలియన్‌లో ఆదివారం బెటాలియన్ కమాండెంట్ ఆనంద్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రగడ కోటయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసిస్టెంట్ కమాండెంట్ పి.ఎన్.డి. ప్రసాద్ మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమం, సహకార చేనేత ఉద్యమాభివృద్ధి, చేనేత రంగ పరిరక్షణకు ప్రగడ కోటయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజాసేవలో ప్రతి ఒక్కరూ నిబద్ధత, నిజాయితీతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ కార్యకర్తకు రూ.30 వేల ఆర్థిక సాయం




**సిద్ధవటం మన జనప్రగతి జూలై 26:**మండలంలోని మాధవరం–1 గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్‌కేఆర్ నగర్ హరిజనవాడకు చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త, పెయింట్ వర్కర్ మారుతోటి పెంచలయ్య అధిక షుగర్ కారణంగా కాలు తొలగించుకుని అనారోగ్యంతో మంచానికే పరిమితమయ్యారు. ఇటీవల ఆయనను టీడీపీ రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి చమర్తి జగన్ మోహన్ రాజు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో చమర్తి జగన్ మోహన్ రాజు ఆదేశాల మేరకు ఆదివారం పార్టీ కార్యాలయంలో పెంచలయ్య కుటుంబ సభ్యులకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు అందించిన సహాయానికి పెంచలయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## వైఎస్ఆర్ సిపి నాయకుడు చంద్రారెడ్డి మృతికి నివాళులు అర్పించిన శ్రీకాంత్ రెడ్డి



**రామాపురం మన జనప్రగతి జూలై 26:**–రామాపురం మండలం హసనాపురం గ్రామం ఊటుకూరువాండ్లపల్లె కు చెందిన వైఎస్ఆర్ సిపి నాయకుడు చంద్రారెడ్డి మృతి చెందారు. ఆదివారం ఊటుకూరువాండ్లపల్లె లో చంద్రారెడ్డి భౌతిక కాయాన్ని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు.అతని మృతిపట్ల సంతాపం తెలిపి వారి కుటుంభ సభ్యులను పరామర్శించారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి**




**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జులై 26:**–కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు, నేరచరిత్ర గలవారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## చేనేత సంక్షేమానికి ప్రగడ కోటయ్య సేవలు ఆదర్శం

**● జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ**



**మదనపల్లె మన జనప్రగతి జూలై 26:**–చేనేత కార్మికుల సంక్షేమం కోసం జీవితాంతం అంకితభావంతో సేవలందించిన స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సంస్కర్త, చేనేత ఉద్యమ నాయకుడు ప్రగడ కోటయ్య సేవలు చిరస్మరణీయమని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ అన్నారు.ప్రగడ కోటయ్య 111వ జయంతి సందర్భంగా ఆదివారం జిల్లా పరిశ్రమల శాఖ, చేనేత & జౌళి శాఖ ఆధ్వర్యంలో మదనపల్లె కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, డీఆర్ఓ వెంకటేశుతో కలిసి ప్రగడ కోటయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రగడ కోటయ్య జయంతిని అధికారికంగా నిర్వహించడం చేనేత కార్మికుల పట్ల ప్రభుత్వ గౌరవానికి నిదర్శనమన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న అనంతరం తన జీవితాన్ని చేనేత కార్మికుల అభ్యున్నతికి అంకితం చేశారని కొనియాడారు. సహకార సంఘాల బలోపేతం, మార్కెటింగ్ అవకాశాల విస్తరణ, చేనేత కార్మికుల ఆర్థికాభివృద్ధికి ఆయన విశేష కృషి చేశారని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ చేనేత రంగ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.డీఆర్ఓ వెంకటేశు మాట్లాడుతూ చేనేత కార్మికుల గౌరవాన్ని పెంపొందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రగడ కోటయ్య జయంతిని అధికారిక రాష్ట్ర వేడుకగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజాప్రతినిధిగా చేనేత కార్మికుల సంక్షేమానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ఈ సందర్భంగా చేనేత రంగ అభివృద్ధికి విశేష సేవలందించిన సీనియర్ చేనేత కార్మికులు ఇతి రాజులు, సీనప్ప, సుబ్బరాయుడు, ఆదినారాయణలను ముఖ్య అతిథులు శాలువాలు, శిల్డ్‌లతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి కె. కృష్ణకిషోర్, చేనేత శాఖ సహాయ సంచాలకుడు పవన్ కుమార్, చేనేత నాయకులు, సహకార సంఘాల ప్రతినిధులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## విష ప్రచారాలతో నారా లోకేష్ ప్రతిష్ఠ దెబ్బతినదు:కొమరా

**- తప్పుడు ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు ఫలించవని వ్యాఖ్య**



**ఒంటిమిట్ట మన జనప్రగతి జూలై 26:**–రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌పై గొడ్డలి పార్టీ నేతలు కొందరు చేస్తున్న విష ప్రచారాలు ఆయన ప్రతిష్ఠను ఏమాత్రం దెబ్బతీయలేవని రాష్ట్ర మాజీ కల్లుగీత కార్మిక సంఘం డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ప్రజల్లో ఆదరణ కోల్పోయిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధారరహిత ఆరోపణలతో రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. మెగా డీఎస్సీ సహా పలు అంశాలపై చేస్తున్న ఆరోపణలను ప్రజలు విశ్వసించడం లేదని, రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టి మళ్లించేందుకే ఇటువంటి ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులతో రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి దిశగా సాగుతోందని, 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తయితే సుమారు 50 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. అమరావతి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, రాజకీయ విమర్శలు ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఉండాలని, తప్పుడు ఆరోపణలు మానుకుని రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని వెంకట నరసయ్య సూచించారు.

## డీసెట్ కౌన్సిలింగ్ జూలై 29 వరకు తొలి విడత ప్రవేశాలు

**- డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి**



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి జులై 26:** 20262028 విద్యా సంవత్సరానికి డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డి.ఎల్.ఎడ్.) కోర్సులో ప్రవేశాల కోసం రాయచోటి డైట్‌లో నిర్వహిస్తున్న తొలి విడత కౌన్సిలింగ్‌కు ఆదివారం నాటికి మొత్తం 51 మంది అభ్యర్థులు హాజరైనట్లు డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాయచోటి డైట్‌లో తెలుగు మాధ్యమంలో 50 సీట్లకు గాను 17 మంది, ఆంగ్ల మాధ్యమంలో 50 సీట్లకు గాను 9 మంది, ఉర్దూ మాధ్యమంలో 50 సీట్లకు గాను 16 మంది అభ్యర్థులు ప్రవేశం పొందినట్లు తెలిపారు. అలాగే బద్వేల్‌లోని ఎస్‌వీసిఎం ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఎలిమెంటరీ టీచర్ ఎడ్యుకేషన్లో ఆంగ్ల మాధ్యమం 50 సీట్లకు గాను 9 మంది అభ్యర్థులు ప్రవేశం పొందినట్లు వెల్లడించారు.తొలి విడత కౌన్సిలింగ్ ఈ నెల 29వ తేదీ వరకు కొనసాగుతుందని, అర్హత కలిగిన అభ్యర్థులు నిర్ణీత గడువులోగా హాజరై ధృవపత్రాల పరిశీలన పూర్తి చేసుకోవాలని సూచించారు. ధృవపత్రాల పరిశీలన అనంతరం అర్హులైన అభ్యర్థులకు వెంటనే ప్రవేశపత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు.ధృవపత్రాల పరిశీలన కార్యక్రమంలో అధ్యాపకులు వెంకట సుబ్బారెడ్డి, శివప్రసాద్, గిరిబాబు యాదవ్, కేదార్నాథ్, వై.సి. రెడ్డప్ప రెడ్డి, మోహన్ నాయక్, కార్యాలయ సిబ్బంది జగదీష్, తిరుమలరావు, రవికిరణ్, వెంకటేష్, అనర్, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం జానా బెత్తెడు ప్రభుత్వం: తులసిరెడ్డి మండిపాటు



**వేంపల్లె మన జనప్రగతి జూలై 26:**–రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం జానా, బెత్తెడు ప్రభుత్వమని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి మండిపడ్డారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగుల జీత భత్యాలకు, పదవి విరమణ పొందిన ఉద్యోగుల పెన్షన్ లకు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వానికి నెలకు రూ.25 వేల కోట్లు అవసరం ఉందన్నారు. అయితే వివిధ మార్గాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నెలకు వచ్చే ఆదాయం రూ.13 వేల కోట్లు మాత్రమేనని తెలిపారు. దీని బట్టి చూస్తే ఆదాయం బెత్తెడు, ఖర్చు జానెడు అన్నట్లు తయారైందన్నారు. ప్రభుత్వ ఆదాయం, ఖర్చుకు మధ్య రూ.12 వేల కోట్లు అంతరం ఉందని, ఆ అంతరాన్ని పూడ్చేందుకు కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తోందన్నారు. బడ్జెట్ అంచనా ప్రకారం 2026–27 ఆర్థిక ఏడాదికి రూ.75,868 కోట్లు అప్పు చేయాల్సి ఉండగా కేవలం మొదటి త్రైమాసికంలోనే రూ.33,623 కోట్లు అప్పు చేయడం గమనార్హమన్నారు. దుబారా ఖర్చులు తగ్గించి, ఆర్థిక క్రమశిక్షణ పాటించి రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని తులసిరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ గౌడ్, విజయ భాస్కర్, అమర్, ఉత్తన్న, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నారాయణగిరి శ్రీవారి పాదాల చెంత వేడుకగా ఛత్రస్థాపనోత్సవం



**తిరుమల మన జనప్రగతి జూలై 26:**–తిరుమలలోని నారాయణగిరి శ్రీవారి పాదాల చెంత ఆదివారం ఛత్రస్థాపనోత్సవం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీవారి పాదాల వద్ద టిటిడి అర్చక బృందం ప్రత్యేకంగా అలంకరించిన గొడుగును ప్రతిష్ఠించారు.ముందుగా తిరుమల శ్రీవారి ఆలయంలో రెండో గంట తర్వాత పూజ సామగ్రి, పుష్పాలు, నైవేద్యం, గొడుగుతో మంగళవాయిద్యాల నడుమ ఆలయ మాడ వీధుల గుండా మేదరమిట్టకు చేరుకున్నారు. అక్కడి నుండి నారాయణగిరికి విచ్చేశారు. ముందుగా శ్రీవారి పాదాలకు తిరుమంజనం చేపట్టారు.అలంకారం, పూజ చేసి నైవేద్యం సమర్పించారు.వేదపారాయణదారులు ప్రబంధ శాత్తుమొర నిర్వహించారు. ఆ తరువాత భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.తిరుమల ఏడుకొండల్లో అత్యంత ఎత్తయిన నారాయణగిరి శిఖరంపై కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామివారు మొదటగా కాలు మోపినట్టు పురాణాల ద్వారా తెలుస్తోంది.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ద్వాదశి నాడు ఛత్రస్థాపనోత్సవం నిర్వహించారు.ఈ ఉత్సవానికి మరో నమ్మకం కూడా ఉంది. సాధారణంగా ఈ కాలంలో గాలులు ఎక్కువగా వీస్తాయి.నారాయణగిరి శిఖరం ఎక్కువ ఎత్తులో ఉండడంతో మరింత ఎక్కువగా గాలులు వీస్తాయి. ఈ గాలుల నుంచి ఉపశమనం కల్పించాలని వాయుదేవుని ప్రార్థిస్తూ ఇక్కడ గొడుగును ప్రతిష్టిస్తారు.

## వైజీఆర్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం: ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డి



**సింహాద్రిపురం మన జనప్రగతి జులై 26:**పులివెందుల నియోజకవర్గంలో వైజీఆర్ ట్రస్టు చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు ఎంతో ప్రశంసనీయమని తంబళ్లపల్లె నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారక నాథ్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం బెంగళూరులో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో నంద్యాలంపల్లెకు చెందిన వైజీఆర్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రనాగు శ్రీధర్ రెడ్డి,ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డిని కలవగా అభినందించారు.ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గంలోని పేద ప్రజలకు,ముఖ్యంగా సింహాద్రిపురం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు విద్య,ఉపాధి,ఆరోగ్య రంగాల్లో వైజీఆర్ ట్రస్ట్ అందిస్తున్న సేవలపై వీరు సుదీర్ఘంగా చర్చించారు.అనంతరం ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డి మాట్లాడుతూ సమాజ సేవలో వైజీఆర్ ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు.భవిష్యత్తులో కూడా పేదలకు మరిన్ని సంక్షేమ ఫలాలు అందించే దిశగా తమ సేవలను విస్తరించాలని శ్రీధర్ రెడ్డికి సూచించారు.ట్రస్ట్ చేపడుతున్న మంచి కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే ప్రశంసలు మరియు ప్రోత్సాహంపై వైజీఆర్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రనాగు శ్రీధర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.శాసనసభ్యుల ప్రోత్సాహం తమ ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఊతాన్నిస్తుందని తెలిపారు.

## విద్యా సంస్థల పరిసర ప్రాంతాలలో మత్తు పదార్థాలు అమ్మితే కఠిన చర్యలు: అర్బన్ సీఐ శ్రీరామ్



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జులై 26:**విద్యా సంస్థల,వాటి పరిసర ప్రాంతాలలో మత్తు పదార్థాలు అందుబాటులో ఉన్నట్లు తేలితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ శ్రీరామ్ హెచ్చరించారు.ఆదివారం స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందంతో కలిసి ఆయన 'మత్తు పదార్థాల వ్యతిరేక పోస్టర్లను' ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై సమాజంలో అవగాహన పెంచేందుకు మంగళవారం లయోలా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులచే భారీ అవగాహన ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐ శ్రీరామ్‌తో పాటు సేవాసమితి అధ్యక్షుడు రాజు,ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సభ్యులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ప్రజాస్వామ్య విజయం

## - రాహుల్ గాంధీ పోరాట ఫలితమే..: కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూలై 26:**-నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత చేపట్టిన ప్రజాస్వామ్య ఉద్యమాల ఫలితంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి లభించిన విజయమని, ఈ విజయాన్ని సాధించిన దేశ యువతకు అభినందనలు తెలిపారు. ఇది విపక్ష నేత రాహుల్ గాంధీ పోరాటానికి దక్కిన విజయమని ఆయన అన్నారు. జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులను కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఉగ్రవాదులతో పోల్చడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన నిరసన హక్కును వినియోగించిన విద్యార్థులను అవమానించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ తన వ్యాఖ్యలపై దేశ ప్రజలకు, ముఖ్యంగా యువతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యార్థుల ఉద్యమంపై చేసిన వ్యాఖ్యలను కూడా పునఃసమీక్షించాలని కోరారు.రాహుల్ గాంధీ దేశ యువత హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ ప్రజల సమస్యలపై ఎల్లప్పుడూ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. దేశ అభివృద్ధికి రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమని, ఆయనను ప్రధానమంత్రిగా, ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ షర్మిలా రెడ్డిని ముఖ్యమంత్రిగా ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

# తల్లిదండ్రులను కోల్పోయిన నిరుపేద విద్యార్థికి మానవత ఆర్థిక సాయం





**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూలై 26:**తల్లిదండ్రులను కోల్పోయిన ఓ నిరుపేద విద్యార్థికి మానవత స్వచ్ఛంద సంస్థ అండగా నిలిచింది.స్థానిక గీతా మందిరంలో చెవ్వా కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మానవత స్వచ్ఛంద సంస్థ నెలవారీ సమావేశంలో 9వ తరగతి చదువుతున్న వి.చైతన్య కుమార్ రెడ్డికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా రూ 7,500 ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ జయరామిరెడ్డి రూ 25,000 చెల్లించి 'మానవత' శాశ్వత సభ్యత్వం పొందారు.ఈ క్రమంలో ఆయనను కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించగా,తాను కూడా సంస్థ సేవా కార్యక్రమాల్లో ఇకపై చురుగ్గా పాల్గొంటానని తెలిపారు.సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఆర్.సందీప్ కుమార్ రెడ్డి,ఎం.సాంబశివారెడ్డి,ఏవి.గోపాల్ రెడ్డి,ఎం.కిరణ్ కుమార్ రెడ్డి,ఎం.రామసుబ్బారెడ్డిలు మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.అనంతరం సంస్థ చైర్మన్ దేవిరెడ్డి కొండారెడ్డి,సెక్రటరీ బి.గురుప్రసాద్,ఈసీ ఎడ్యుకేషన్ బి.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పలు పాఠశాలలను సందర్శించి విద్యార్థుల్లో మానవతా విలువల తోపాటు నైతిక విలువలను పెంపొందించేందుకు కృషి చేస్తామని చెప్పారు.ఈ సమావేశానికి హాజరైన సభ్యులకు రిటైర్డ్ లెక్చరర్ ఏవి.గోపాల్ రెడ్డి అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు.చివరిగా జాతీయ గీతాలాపనతో సమావేశం ముగిసింది.

# యోగ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దృఢపరుస్తుంది

## యోగా గురువు హనుమంత్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

## యోగా శాఖ ఆత్మీయ సమ్మేళనంలో గురూజీకి ఘన నివాళులు

**పులివెందుల టౌన్ మన జనప్రగతి జూలై 26:-** యోగ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దృఢపరుస్తుందని యోగ గురువు వెంకట్రామిరెడ్డి తెలిపారు. ఆదివారం యోగా గురువు హనుమంత్ రెడ్డి 8వ వర్ధంతి, పులివెందుల పట్టణంలో యోగా సాధన ప్రారంభమై 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పులివెందుల పట్టణంలోని సరస్వతీ విద్యామందిరంలో యోగా శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. గురూజీ వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా గురు పూజ నిర్వహించి, యోగా గురువు హనుమంత్ రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గురూజీ హనుమంత్ రెడ్డి శిష్యులు ఆయనతో తమకున్న అనుబంధాన్ని, ఆయన అందించిన యోగా శిక్షణ ద్వారా పొందిన అనుభవాలను గుర్తుచేసుకున్నారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాల్సిన అవసరం ఉందని గురూజీ వెంకట్రామిరెడ్డి వివరించారు. యోగా ప్రాముఖ్యతను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని ఆయన సూచించారు. యోగ సభ్యులు మాట్లాడుతూ యోగ వల్ల వారి జీవితాల్లో జరిగిన మార్పుల గురించి క్షుణ్ణంగా వివరించారు, అలాగే యోగా గురువు చెప్పిన మాటలను గుర్తుకు చేసుకున్నారు.అనంతరం నిర్వహించిన భోజన కార్యక్రమంలో యోగా శాఖ సభ్యులు, శిష్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, బయపురెడ్డి, నాగరాజు, శివారెడ్డి , సన్రైజ్ యోగా గ్రూపు సభ్యులు, యోగ శిష్యులు తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు విజయవంతం

## • రాష్ట్ర స్థాయికి 30 మంది ఎంపిక





**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూలై 26:**-భాష అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్థానిక అన్నిబీసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో జిల్లా స్థాయి అండర్-14, అండర్-16 జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు విజయవంతంగా నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 4వందల మంది బాలబాలికలు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. 60 మీటర్లు, 6 వందల మీటర్ల పరుగులు, లాంగ్ జంప్, హై జంప్, జావెలిన్ త్రో, షాట్‌పుట్, ట్రైయాథ్లాన్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ పోటీల ఆధారంగా 30 మంది క్రీడాకారులను రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపిక చేశారు. వీరు ఆగస్టు 11, 12, 13 తేదీల్లో తిరుపతిలో జరగనున్న ఏపీ స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. క్రీడల నిర్వహణలో వ్యాయామ సంచాలకులు నాగూర్ భాష, సుబ్బయ్య, రాఘవ, చరణ్, నాగేశ్వరరావు, ప్రణవి, హసీనా, ఖాదర్ రెడ్డి, దిలీప్, కోచ్ వివేకానంద రెడ్డి, శివ తదితరులు సహకరించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన వారందరికీ నిర్వాహకులు వై. అహ్మద్ భాష, భాష అథ్లెటిక్స్ ఫౌండేషన్ కార్యదర్శి మరియు జిల్లా అథ్లెటిక్స్ సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# మానవత సేవలు విస్తృతం చేసేందుకు కృషి

## - మానవత ఛైర్మన్ బండ్రెడ్డి చక్రపాణి రెడ్డి



**వేంపల్లె మన జనప్రగతి జూలై 26:**-మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలను మరింత విస్తృతం చేసేందుకు కృషి చేస్తామని ఆ సంస్థ మండల శాఖ ఛైర్మన్ బండ్రెడ్డి చక్రపాణి రెడ్డి వెల్లడించారు. ఆదివారం స్థానిక శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల ఆవరణలో మాసాంతర సమావేశాన్ని నిర్వహించారు. మానవత క్రియా శీలక కార్యక్రమాలతో పాటు కొత్త భవనం నిర్మాణానికి దాతలను సేకరించే విధానాలపై చర్చించారు. బాడీ ఫ్రీజర్స్, చైతన్య రథం కార్యక్రమాలపై సమన్వయాన్ని ఎలా బలోపేతం చేయాలో విశ్లేషించారు. దాతలు ముందుకు వచ్చి ఉత్తమ సమాజ నిర్మాణంలో తోడ్పాటు అందించాలని మానవత కుటుంబ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ ఛైర్మన్ రంగారెడ్డి, అధ్యక్షుడు పోలూరు సుభాష్, కుటుంబ సభ్యులు శివ మహేశ్వర రెడ్డి, ధనుంజయ, చైతన్య కుమార్, డా.యోగీశ్వర బాబు, రాజారాం, రంగయ్య, రామ్మోహన్ రెడ్డి, బాబా షరీఫ్, గోవర్ధన్, అరవింద్, యస్దాన్, చలపతి, శ్రావణ్, తేజ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్ బాబు చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్న వైసిపి.

## • తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గాజుల ఖాదర్ బాషా



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి జూలై 26:**-మోసాలు అక్రమాలు భూకబ్జాలు విధ్వంసము నేరాలు కు కేర్ అఫ్ అడ్రస్ వైసిపి పార్టీ అని గాజుల ఖాదర్ బాషా తీవ్రంగా దుయ్యబట్టారు.ఆదివారం నాడు మంత్రి క్యాంపు కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..వైసిపి పార్టీకి ఒక క్రికెట్ టీం మాదిరిగా రాష్ట్ర ప్రజలు11 సీట్లు ఇచ్చిన ఇంకా సిగ్గు రాలేదని చెప్పారు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు నిరంతర శ్రామికునిగా యువత భవిష్యత్తుమరియు ప్రజల కోసం కష్టపడుతుంటే ఓర్వలేక నిరాధారమైన ఆరోపణలు చేయడం సబబు కాదని తెలిపారు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక డీఎస్సీ నిర్వహించి 16,347 పోస్టులు నిరుద్యోగులకు భర్తీ చేస్తే చెప్పిన మాట నిలబెట్టుకున్నారని ఎలాగైనా ఏదో ఒక నెపంతో బురద చల్లాలని ఓర్వలేక వైసీపీ నాయకులు పిచ్చి పట్టి డీఎస్సీలో భారీ స్కాం జరిగిందని మాట్లాడటం వారి అవివేకానికి నిదర్శనమని తెలిపారు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పి ఏ ఒక్క ఉద్యోగం ఇవ్వక కేవలం న్యూ ఇయర్ క్యాలెండర్ ఆవిష్కరించుకుంటూ నిరుద్యోగ యువతకు మోసం చేయలేదా అని సూటిగా ప్రశ్నించారు ఏ రోజు కూడా విద్యార్థుల భవిష్యత్తు గురించి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచించ లేదని కేవలం దాచుకోవడం దోచుకోవడం తప్ప నిరుద్యోగులకు న్యాయం చేయలేదని చెప్పారు వైసీపీ పార్టీ ఒక విష వృక్షం అని కుల మతాల మధ్య చిచ్చు పెట్టి పబ్బం గడుపుకునే పార్టీ అని తెలిపారు ఈరోజు లోకేష్ బాబు పనితీరును రాష్ట్ర ప్రజలందరూ ప్రశంసిస్తున్నారని నిరుద్యోగులకు ఉద్యోగాలు తెచ్చేందుకు విదేశాలలో ఉన్న ఎంతో మంది పారిశ్రామికవేత్తలు ను కలిసి పరిశ్రమలు తెచ్చేందుకు కృషి చేస్తుంటే అది కూడా ఓర్వలేని స్థితిలో పిచ్చి పట్టినట్టు మాట్లాడుతున్నారని చెప్పారు.

# వాతావరణ పంటల భీమా 31 వరకు పొడిగింపు

## - మండల వ్యవసాయ అధికారి అంగోత్ రమేష్



**లింగాల మన జనప్రగతి జూలై 26:**-లింగాల మండల పరిధిలోని రైతులకు వాతావరణ బీమా పథకాన్ని మరో వారం రోజుల( ఈ నెల 31 తేదీ వరకు) పొడిగింపు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి రమేష్ తెలిపారు.రైతులు సాగు చేసిన అరటి, బత్తాయి(చీనీ), పత్తి, వేరుసెనగ పంటలకు వాతావరణ బీమా నమోదుకు ఈ నెల 31 తేదీ వరకు పొడిగించినట్లు వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం (ఆర్.డబ్ల్యు.బి.సి.ఐ.ఎస్)ను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రమేష్ కోరారు.పంటల బీమా నమోదు వివరాలను క్షేత్రస్థాయిలో ఈ-పంట నమోదుతో ధ్రువీకరిస్తారని తెలిపారు. బీమా నమోదు కోసం ప్రతి రైతుకు ఫార్మర్ ఐడీ (రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య) తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ఫార్మర్ ఐడీ లేని రైతులు ఆందోళన చెందకుండా తమ పరిధిలోని రైతు సేవా కేంద్రం లో వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా ఆధార్, ఆధార్‌తో అనుసంధానమైన బ్యాంకు ఖాతా, పట్టాదారు పాస్‌బుక్, పంట ధృవీకరణ పత్రం వివరాలతో సమీపంలోని సీఎస్‌సీ కేంద్రాల్లో బీమా నమోదు చేసుకోవాలని, గడువు ముగిసేలోపు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏవో విజ్ఞప్తి చేశారు.

# పోలీసు కార్యాలయంలో ఘనంగా ప్రగడ కోటయ్య జయంతి



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి జూలై 26:**-అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ ఆదేశాల మేరకు మదనపల్లె పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆదివారం చేనేత రంగ పితామహుడు ప్రగడ కోటయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు.అదనపు ఎస్పీ (పరిపాలన) వెంకటాద్రి కోటయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చేనేత కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం, ఆప్కో సంస్థ ఏర్పాటులో పోషించిన కీలక పాత్రను కొనియాడారు.ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, రాజ్యసభ సభ్యుడిగా ప్రజాసేవలో ఆయన అందించిన సేవలను గుర్తు చేశారు.ఏఆర్ డీఎస్పీ డి. ఏడుకొండలరెడ్డి, ఆర్ఐ (అడ్మిన్) యు. రంగనాథబాబు, ఆర్ఎస్ఐలు శ్రీనివాస్, రవి, అమరనాథ్‌రెడ్డి తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# యాదవ సమాజ అభ్యున్నతికి కృషి చేస్తా..!

## - అఖిలభారత యాదవ మహా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వడ్డెరపు ఓబుల్ రెడ్డి యాదవ్ నియామకం



**వేముల మన జనప్రగతి జూలై 26:**-యాదవ సమాజ అభ్యున్నతే తన లక్ష్యమని,సంఘం అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వర్తిస్తూ రాష్ట్రవ్యాప్తంగా యాదవుల్లో చైతన్యం, ఐక్యత పెంపొందించేందుకు కృషి చేస్తానని "అఖిల భారత యాదవ మహా సంఘం" రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్డెరపు ఓబుల్ రెడ్డి యాదవ్ పేర్కొన్నారు.వేముల మండలంలోని వేముల గ్రామానికి చెందిన వడ్డెరపు ఓబుల్ రెడ్డి యాదవ్‌ను అఖిలభారత యాదవ మహా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా 2026 2029 పదవీకాలానికి నియమించారు. ఆదివారం కడపలో నిర్వహించిన యాదవ మహాసభ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు పీరయ్య యాదవ్ ఆయనకు నియామక పత్రాన్ని అధికారకంగా అందజేసి బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా ఓబుల్ రెడ్డి యాదవ్ మాట్లాడుతూ..రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. యాదవ వంశీయుల విద్యా, సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ సంఘ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. యాదవ సమాజ సంక్షేమం, ఐక్యత, అభ్యున్నతే తన ధ్యేయమని పేర్కొన్నారు.ఈ బాధ్యతలు అప్పగించిన అఖిలభారత యాదవ మహా సంఘం రాష్ట్ర నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, సంఘ అభివృద్ధికి అంకితభావంతో సేవలందిస్తానని ఆయన స్పష్టం చేశారు.

# ఇసుక అక్రమ రవాణాను అరికట్టండి

**• వైఎస్ఆర్సీపి కన్వీనర్ కల్లూరు చంద్రఓబుల్ రెడ్డి**



**వేంపల్లె మన జనప్రగతి జూలై 26:**-స్థానిక పాపాగ్ని నది నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని, వీటిని అరికట్టాలని వైఎస్ఆర్సిపి వేంపల్లె మండల కన్వీనర్ కల్లూరు చంద్రఓబుల్ రెడ్డి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు నెలల నుంచి పెద్ద ఎత్తున పాపాగ్నినది ప్రాంతం నుంచి టిప్పర్లతో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. అలాగే చక్రాయపేట మండలం కుమారకాల్వ ప్రాంతంలో అక్రమంగా ఇసుక తరలింపు కారణంగా గుంతలు ఏర్పడ్డాయని, దీంతో నెల రోజుల కిందట ఇద్దరు యువకులు నీటి గుంతల్లో పడి మృత్యువాత పడ్డారన్నారు. ఇసుకను అక్రమంగా బెంగళూరు తదితర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇసుక రవాణా ద్వారా భూగర్భ జలాలు అడుగంటి పోయి తీవ్ర సాగు, తాగునీటి సమస్య తలెత్తే ప్రమాదం ఉందన్నారు ఇసుక రవాణాను అరికట్టేందుకు జిల్లా కలెక్టర్, మైనింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఉపాధ్యక్షులు మునీర్, రవిశంకర్ గౌడ్, మాజీ ఎంపిపి కొండయ్య, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, నిసార్ బాషా, మణిగోపాల్ రెడ్డి, కటిక చంద్ర, ఖాన్, మునేష్, శంకరయ్య, గంగాధర్, నాగసుబ్బారెడ్డి, శ్రావణ్, గోపి, దితరులు పాల్గొన్నారు.

# 19 మంది కంటి రోగులకు ఆపరేషన్లు



**రాయచోటి స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జులై 26:-** రాయచోటి మండల పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 19 మంది కంటి రోగులకు ఆపరేషన్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు రాజంపేట,రైల్వే కోడూరు, సుండుపల్లె,వీరబల్లి, యర్రావారిపాలెం, కేవీపల్లి, కలకడ,కలికిరి,పీలేరు, గుర్రంకొండ,పెద్దమండెం, ఎన్.పి.కుంట,చక్రాయపేట, కడప తదితర ప్రాంతాల నుండి వచ్చిన 30 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన కంటి వైద్యులు అందులో అర్హులైన 19 మంది కంటి రోగులకు ఆపరేషన్ లు నిర్వహించారు. అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 25 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు,అద్దాలు పంపిణీ చేశారు. అనంతరం కంటి ఆపరేషన్ ల కోసం వచ్చిన కంటి రోగులతో పాటు వారి వెంట ఉన్న సహాయకులకు అన్నమయ్య జిల్లా పరిధిలోని గుర్రంకొండ మండలం నడిమి కండ్రిగ పంచాయతీలోని మొటుకు గ్రామానికి చెందిన దాత ఎన్నారై ఎర్రగొండ గోవర్ధన్ రెడ్డి ఆర్థిక సహకారంతో కంటి రోగులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వై వి ఆర్ స్వరూప్ గుప్తా,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ భాష, కంటి ఆసుపత్రి కోశాధికారి శివప్రసాద్ రెడ్డి,ఏపీఐఐసి మాజీ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి,కంటి వైద్యులు సురేష్ బాబు,ఆఫ్తాలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రగాఢ కోటయ్య సేవలు చిరస్మరణీయం



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూలై 26:**-చేనేతల అభ్యున్నతి కోసం దివంగత ప్రగాఢ కోటయ్య చేసిన సేవలు చిరస్మరణీయం అని, ఆయన చేసిన త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ అన్నారు. ఆదివారం కర్నూలు మినీ కాన్ఫరెన్స్ హాలులో చేనేత జోలి శాఖల ఆధ్వర్యంలో ప్రగాఢ కోటయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలు త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం చేనేత సంఘం నాయకులు జాయింట్ కలెక్టర్ ను సన్మానించారు. చేనేత కార్మికులను నేటికీ అదే రుతులో కొనసాగుతున్న వారిని శాలువాలు కప్పి, మెమొంటోలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణుగోపాల్, చేనేత కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కార్గిల్ యుద్ధ సైనికుల త్యాగాలు మరవనివి

**ఎమ్మిగనూరు మన జనప్రగతి జులై 26:**-దేశంలోకి చెరబడుతున్న శత్రువులను తరిమికొట్టి వారి దాడుల్లో ప్రాణాలు అర్పించిన కార్గిల్ యుద్ధ సైనికుల త్యాగాలు మరువనివి అని న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు రసీదుల్లా, న్యాయవాదులు మల్లికార్జున, జి.ఎం. భాషాలు అన్నారు. ఆదివారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు బీసీ బాలుర హాస్టల్లో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కార్గిల్ దివాస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులకు కార్గిల్ యుద్ధంలో జరిగిన సంఘటనలు, ప్రాణాలు కోల్పోయిన సైనికుల యొక్క త్యాగాలను తెలియజేశారు. ప్రతి పౌరుడు భారతదేశం యొక్క ప్రతిష్టను కాపాడేలా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న సైనికులు నసురుద్దీన్, ఇస్మాయిల్, నరసపలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎం.కే. లింగమూర్తి, రామకృష్ణ, శ్రావణి, మహేశ్వరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# యువత పోరాటానికి హ్యాట్సాఫ్: మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ



**పత్తికొండ మన జనప్రగతి జూలై 26:**-నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ వ్యవహారంపై ఢిల్లీలో యువతీ యువకులు చేపట్టిన ఉద్యమం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ పేర్కొన్నారు. కర్నూలులో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, పరీక్షల పారదర్శకత, విద్యార్థుల భవిష్యత్తు కోసం యువత ఐక్యంగా పోరాడడం అభినందనీయమని అన్నారు. నీట్ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం స్పందించి, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ప్రజాస్వామ్యంలో బాధ్యతాయుతమైన పరిణామంగా నిలిచిందని ఆమె పేర్కొన్నారు. అదే తరహాలో ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ నియామక ప్రక్రియపై అభ్యర్థులు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలు, అవకతవకల ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి పారదర్శకంగా స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై సమగ్ర విచారణ నిర్వహించి, వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. డీఎస్సీ వ్యవహారంలో నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన పదవికి రాజీనామా చేయాలని పలువురు అభ్యర్థులు, ప్రజాసంఘాలు, ప్రతిపక్ష నాయకులు డిమాండ్ చేస్తున్న విషయాన్ని ఆమె ప్రస్తావించారు. ప్రజాస్వామ్యంలో విద్యార్థుల భవిష్యత్తు, పరీక్షల విశ్వసనీయతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని శ్రీదేవమ్మ అన్నారు. అధికారంలో ఎవరున్నా పరీక్షల నిర్వహణలో లోపాలు లేదా అవకతవకలు చోటుచేసుకుంటే బాధ్యులు జవాబుదారీతనం ప్రదర్శించడం ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేస్తుందని, యువత స్వరం వినిపించినప్పుడు ప్రభుత్వాలు స్పందించాల్సిందేనని ఆమె పేర్కొన్నారు.

# సౌత్ మోపూరు పెద్దదిక్కును కోల్పోయింది: మంత్రి నారాయణ



**నెల్లూరు మన జనప్రగతి జూలై 26:**-భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) సీనియర్ నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘ రాష్ట్ర మాజీ అధ్యక్షులు పముజుల దశరథ రామయ్య మృతి పట్ల రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. సంతపేటలోని సీపీఐ కార్యాలయంలో ప్రజల సందర్శనకోసం ఉంచిన పముజుల దశరథ రామయ్య భౌతిక కాయాన్ని ఆదివారం మంత్రి నారాయణ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ, పముజుల దశరథ రామయ్య మృతి నెల్లూరు జిల్లాకు తీరని లోటని అన్నారు. సుమారు 40 సంవత్సరాల పాటు సౌత్ మోపూరు గ్రామానికి సర్పంచ్‌గా, ఎంపీటీసీగా సేవలందించి ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. పేదల పక్షాన నిలబడి భూ పోరాటాల్లో తనదైన పాత్ర పోషించారని, సామాన్య కార్యకర్తగా సీపీఐలో ప్రస్థానం ప్రారంభించి ప్రజానాయకుడిగా ఎదిగిన అరుదైన వ్యక్తిగా గుర్తింపు పొందారని తెలిపారు. నెల్లూరు జిల్లా రాజకీయాల్లో ఆయన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. పముజుల దశరథ రామయ్య మృతితో సౌత్ మోపూరు గ్రామం పెద్దదిక్కును కోల్పోయిందన్నారు.. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని వారికి భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. మంత్రితో పాటు మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ,సిటీ టీడీపీ నేతలు పముజులకు నివాళులు అర్పించారు

# ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి: మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి మన జనప్రగతి జూలై 26:**-రాష్ట్రంలో వర్షపాతం లోటు కొనసాగుతున్న నేపథ్యంలో ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సమగ్ర కార్యాచరణ అమలు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. రైతుల పంటల రక్షణ, నేల తేమ సంరక్షణ, ప్రత్యామ్నాయ పంటల సాగు, అత్యవసర విత్తనాల అందుబాటు, వాతావరణ సూచనలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో సాధారణంతో పోలిస్తే 53.7 శాతం వర్షపాతం లోటు నమోదైందని, 28 జిల్లాల్లో 21 జిల్లాలు వర్షాభావ పరిస్థితుల్లో ఉన్నాయని మంత్రి తెలిపారు. అధిక ప్రమాద మండలాల్లో ప్రత్యామ్నాయ పంటల సాగును వేగవంతం చేయడంతో పాటు అత్యవసర విత్తన ప్రణాళికను మిషన్ మోడ్‌లో అమలు చేయాలని ఆదేశించారు. రైతులకు వాట్సాప్, ఎస్ఎంఎస్, రైతు సేవా కేంద్రాల ద్వారా నిరంతరం వాతావరణ, పంటలపై సూచనలు అందించాలని, 24ఐ7 రాష్ట్ర ఎల్‌నినో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. అలాగే పంటల బీమా నమోదు గడువులపై విస్తృత అవగాహన కల్పించి, అర్హులైన రైతులందరూ పీఎంఎఫ్‌బీవై, ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్ పథకాలలో నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు.

## "1100 కాల్ సెంటర్" సేవలు వినియోగించుకోండి: డీఆర్వో మల్లికార్జునుడు

**కడప,మన జనప్రగతి జులై 26 :-** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం అందుబాటులో ఉంచిన "1100 కాల్ సెంటర్" సేవలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో మల్లికార్జునుడు కోరారు. ఈ నెల 27వ తేదీన సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కలెక్టరేట్‌లోని సభాభవన్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి 10 గంటల వరకు నిర్వహించే డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో 08562-244437 ల్యాండ్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చని తెలిపారు. గతంలో ఇచ్చిన అర్జీల వివరాలు తెలుసుకోవడానికి 1100కు కాల్ చేయవచ్చని, అలాగే పీజీఆర్ఎస్‌కు వచ్చే వారు పాత అర్జీ రసీదు ఉంటే.. వెంట తీసుకురావాలని కోరారు

# జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు డా. కృష్ణారెడ్డి ఆర్థిక సహాయం




**హైదరాబాద్ మన జనప్రగతి జూలై 26:-** ఆగస్టు 2, 2026న బెంగళూరులో నిర్వహించనున్న 15వ జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్లో పాల్గొననున్న జివిఆర్ కరాటే అకాడమీ విద్యార్థులు అవిజ్ఞ వెంకట్ రెడ్డి మరియు అన్విత్ పటేల్లకు ప్రముఖ సామాజిక సేవకులు డాక్టర్ కృష్ణారెడ్డి ఆర్థిక సహాయాన్ని (స్పాన్సర్‌షిప్) అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో హిమాయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్న గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చి తెలంగాణకు, అకాడమీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జివిఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికి ప్రోత్సాహం అందించిన డాక్టర్ కృష్ణారెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి ప్రోత్సాహం క్రీడాకారుల్లో మరింత ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ బ్లాక్ బెల్ట్‌లు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని, జాతీయ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొననున్న క్రీడాకారులకు అభినందనలు తెలియజేస్తూ విజయవంతంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.

# బళ్లారిలో ఘనంగా వల్లెపు వరప్రసాద్ 58వ జన్మదిన వేడుకలు



**బళ్లారి,మన జనప్రగతి జూలై 26:-** పులివెందుల మున్సిపల్ మాజీ చైర్మన్, ప్రజానేత, సేవాతత్పరులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా పేరొందిన వల్లెపు వరప్రసాద్ 58వ జన్మదిన వేడుకలు కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి జిల్లా కేంద్రంలో ఆయన ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, అభిమానుల ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి వరప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆయురారోగ్యాలతో, దేవుని ఆశీస్సులతో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో ఆయన మరింత ముందుకు సాగుతూ సమాజానికి విశేష సేవలు అందించాలని కోరుతూ తమ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బళ్లారి వడ్డెర సంఘం నాయకులు జెరిపేటి రామచంద్రయ్య, ప్రశాంత్, రాజా హాజరయ్యారు. అలాగే లక్ష్మణ్, గంగిరెడ్డి, పురుషోత్తం, శివ, ఎల్లయ్య తదితరులు పాల్గొని వరప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎస్ ఉప్పరపల్లె శ్రీనివాసపురంలో గ్రామసభ

**- రోడ్డు భద్రత,పోక్సో,సైబర్ నేరాలపై అవగాహన**



**రైల్వే కోడూరు మన జనప్రగతి జూలై 26:**-తిరుపతి జిల్లా రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్. ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ శ్రీనివాసపురంలో ఆదివారం కోడూరు పట్టణ సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ ప్రసాద్ రెడ్డిల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు రోడ్డు భద్రత, పోక్సో చట్టం, బాల్య వివాహాల నివారణ, సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కల్పించారు. సీ.ఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ... ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీటు బెల్ట్ వినియోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా ప్రయాణించడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. పిల్లలపై లైంగిక వేధింపులను నిరోధించేందుకు అమల్లో ఉన్న పోక్సో చట్టం గురించి వివరించి, పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మనజనప్రగతి
27- 07 - 2026

# మానవత్వానికి మహోన్నత పురస్కారం

**- అన్నం శ్రీనివాసరావుకు 'నేషనల్ సేవా ధార్మిక్' అవార్డు!**

**- లతా రాజా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఖమ్మంలో వైభవంగా పురస్కార ప్రదానోత్సవం**







**ఖమ్మం ప్రతినిధి, మన జనప్రగతి జులై 26 :-**"సేవే మార్గం... మానవత్వమే పరమార్థం" అని నిరూపిస్తూ, స్వార్థం లేని సమాజంకోసం తమ జీవితాలను ధారపోస్తున్న నిశ్శబ్ద సేవకులకు సముచిత గౌరవం లభించింది. లతా రాజా ఫౌండేషన్ (హైదరాబాద్) ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మంలోని ఎస్.ఆర్. గార్డెన్స్‌లో 'నేషనల్ సేవా ధార్మిక్ అవార్డ్స్' ప్రదానోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా, హృదయాలను హత్తుకునేలా జరిగింది. మానవతా విలువలను చాటిచెప్పేలా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో, సమాజ సేవకుల త్యాగాలను డిజిటల్ స్క్రీన్‌పై ప్రదర్శించి సభకు హాజరైన ప్రతి ఒక్కరిలో సేవాభావనను రగిలించారు. **అక్కరలో ఉన్నవారికి అండగా నిలిచే చేతులకు అభినందనల నీరాజనం** దేశవ్యాప్తంగా అపారమైన సేవలు అందిస్తున్న నలుగురు మహనీయులను గుర్తించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల నుండి ఒక్కొక్కరిని ఈ ప్రతిష్టాత్మక అవార్డుతో పాటు రూ. 1,00,000 (లక్ష రూపాయల) పారితోషికంతో ఘనంగా సత్కరించారు. కర్ణాటకకు చెందిన ప్రముఖ సేవకుడు ఆటో రాజాతో పాటు పలువురిని ఈ సందర్భంగా గౌరవించారు. **తెలంగాణ రాష్ట్రం గర్వించదగ్గ దిశగా.. అన్నం శ్రీనివాసరావు** అనాథలకు, నిరాశ్రయులకు కొండంత అండగా నిలుస్తున్న అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుకి ప్రత్యేక గుర్తింపు లభించింది. ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ సమరం, డాక్టర్ ఎం.ఎఫ్. గోపీనాథ్ లు శ్రీనివాసరావును పూలదండలు, శాలువాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సమరం, డాక్టర్ ఎం.ఎఫ్. గోపీనాథ్ లు మాట్లాడుతూ... "ఎవరూ చేయలేని, సాహసించలేని అత్యంత పవిత్రమైన సేవలను అన్నం శ్రీనివాసరావు చేస్తున్నారన్నారు. నిరుపేదల, అనాథల కన్నీళ్లు తుడిచే ఇటువంటి సేవకులు సమాజానికి దిశానిర్దేశకులు అన్నారు." సేవకు గుర్తింపునివ్వడం అంటే సమాజంలో మంచిని మరింత పెంచడమేనని ఈ సభ నిరూపించింది. సమాజ శ్రేయస్సు కోసం తపించే ప్రతి హృదయానికి ఈ వేడుక ఒక స్ఫూర్తినింపిన అపురూప ఘట్టంగా నిలిచిపోతుంది. **స్ఫూర్తినింపిన సేవాయజ్ఞం...** లతా రాజా ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ కేకే రాజా నేతృత్వంలో నిర్వహించిన ఈ మహోత్సవానికి దేశస్థాయి ప్రముఖులతో పాటు ఖమ్మం నగరం నుండి దాదాపు 1,500 మందికి పైగా ప్రజలు హాజరై సేవకుల శ్రమను, త్యాగాన్ని అభినందించారు. వచ్చిన అతిథులందరికీ ఫౌండేషన్ నిర్వాహకులు భోజన సౌకర్యాలు కల్పించి తమ ఉదారతను చాటుకున్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల విజయం

**- లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బానోతు భద్రు నాయక్**



**ఖమ్మం ప్రతినిధి, మన జనప్రగతి జులై 26 :-**కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర రాజీనామా చేయడం విద్యార్థుల విరోచీత పోరాట ఫలితమని, ఇది విద్యార్థుల విజయమని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బానోతు భద్రు నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదే పదే నీట్ పరీక్షలు లీక్ కావడం, ఆ తప్పులను సరి దిద్దుకోక పోవడం, ప్రశ్నించిన వారిపై పలు రకాల నిందలు వేయడం, కేంద్రంలో అధికారం చేలాయిస్తున్నా బీజేపి నాయకులకు అలవాటుగా మారిందని విమర్శించారు. ఇక నుండి ఇలాంటి ఆటలు సాగవని విద్యార్థులు చేసిన విరోచిత పోరాటం ఒక గుణ పాఠం చెప్పిందని తెలిపారు. పొరుగు దేశాలు నేపాల్, బంగ్లాదేశ్ లలో కూడా ఇదే విధంగా విద్యార్దులు పోరాడి సాధించిన విజయాల నుండి మన దేశంలో ఇప్పుడు ఈ విజయం చూసి పాలకులు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభించే పునర్ ఆలోచన చేయాల్సిన అవశ్యకతను కలుగచేయడం శుభపరిణామంగా పేర్కొన్నారు. సీఏఏ, ఎన్నార్సీ, రైతుల ఉద్యమం వంటి పలు ఉద్యామాలు, ఇప్పుడు ఈ పోరాటం.... భవిష్యత్ ఉద్యామాలు, పోరాటలకు కొత్త దారి చూపించిందన్నారు. ఉద్యమ కారులు దీనినుండి స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి కొత్త నాయకత్వం

**ఎంపీజే జిల్లా అధ్యక్షుడు షేక్ ఖాసీం**

**ఉద్యమకారుల జేపీసీ చైర్మన్‌గా గుండా కరుణాకర్‌రెడ్డి బాధ్యతలు**

**ప్రజా హక్కుల పరిరక్షణే లక్ష్యమని.. ఉద్యమకారుల ఐక్యతతో తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపు**

**ఖమ్మం ఎంపీజే కార్యాలయంలో ఆత్మీయ సత్కారం... అభినందనల నీరాజనం**







**ఖమ్మం ప్రతినిధి, మన జనప్రగతి జులై 26 :-** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారుల సేవలకు సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని మరోసారి చాటిచెప్పేలా తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నూతన చైర్మన్‌గా ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామానికి చెందిన తెలంగాణ హైకోర్టు సీనియర్ న్యాయవాది గుండా కరుణాకర్‌రెడ్డి నియమితులవడం గర్వకారణమని ఎంపీజే జిల్లా అధ్యక్షుడు షేక్ ఖాసీం అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణకు అంకితభావంతో సేవలందిస్తున్న ఆయనకు లభించిన ఈ బాధ్యత పట్ల షేక్ ఖాసీంతో పాటు ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం కస్బాబజార్‌లోని మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) కార్యాలయంలో ఆదివారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీజే జిల్లా అధ్యక్షుడు షేక్ ఖాసీం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు, ఉద్యమకారులు, సామాజిక సేవకులు కరుణాకర్‌రెడ్డికి పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సన్మానం అనంతరం మాట్లాడిన గుండా కరుణాకర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమకారులంతా భేదాభిప్రాయాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కొంతమంది స్థానికేతర వ్యాపారులు పన్నుల ఎగవేతకు పాల్పడుతున్నారని, దీనివల్ల రాష్ట్ర ఖజానాకు ఆదాయ నష్టం కలగడంతో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం వెంటనే దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ ఉద్యమం కేవలం ఒక రాజకీయ ప్రయాణం కాదని, ప్రజల ఆత్మగౌరవం, హక్కులు, భవిష్యత్తు కోసం సాగిన మహోద్యమమని పేర్కొంటూ, ఆ స్ఫూర్తిని సజీవంగా ఉంచే బాధ్యత ప్రతి ఉద్యమకారుడిపైనా ఉందన్నారు. సమాజానికి సేవ చేసే ప్రతి వ్యక్తికి తగిన గుర్తింపు లభించినప్పుడే సేవాభావం మరింత విస్తరిస్తుందని ఆయన అన్నారు. ప్రజా హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, తెలంగాణ అభ్యున్నతి కోసం అంకితభావంతో పనిచేసే ఉద్యమకారులకు సమాజం అందిస్తున్న గౌరవం మరింత బాధ్యతను పెంచుతుందని, ప్రజాసేవే పరమోన్నత ధ్యేయంగా ముందుకు సాగే వారికి ఇటువంటి గుర్తింపులు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది, ఎంపీజే వ్యవస్థాపకుడు హైదర్ అలీ, ప్రధాన కార్యదర్శి నాసర్, సతీష్, కోశాధికారి అబ్దుల్ హకీమ్, జిల్లా నాయకులు రఫీ, రజ్జబ్ అలీ, అహ్మద్, సేవా బ్యాంకు మేనేజర్ రఫీ, రజాక్, తెలంగాణ ఉద్యమకారులు ఆసిఫ్, బురహన్ తదితరులు పాల్గొని కరుణాకర్‌రెడ్డికి అభినందనలు తెలియజేశారు.

# భగత్‌నగర్ దోపిడీ కేసుపై జోన్-3 డీఐజీ సన్‌ప్రీత్ సింగ్ సమీక్ష

**- నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశం**





**కరీంనగర్,మన జనప్రగతి జులై 26 :-** జోన్-3 డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీఐజీ) సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్ శనివారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఐపీఎస్ పుష్పగుచ్ఛం అందజేసి డీఐజీకి ఘన స్వాగతం పలికారు. సందర్శనలో భాగంగా ఇటీవల భగత్‌నగర్‌లోని ఓ ఇంట్లో జరిగిన దోపిడీ ఘటనపై డీఐజీ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. కేసు దర్యాప్తు పురోగతిపై పోలీస్ కమిషనర్ నుంచి వివరాలు తెలుసుకున్న ఆయన, నిందితులను వీలైనంత త్వరగా గుర్తించి అరెస్టు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిందితులను వదిలిపెట్టవద్దని, పటిష్టమైన ఆధారాలతో ఛార్జ్‌షీట్ దాఖలు చేసి కోర్టు ద్వారా వారికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) ఆధ్వర్యంలో సైబర్ నేరాల నివారణ, దర్యాప్తుపై నిర్వహించిన ఉన్నతస్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో డీఐజీ సన్‌ప్రీత్ సింగ్, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం కలిసి కమిషనరేట్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. ఈ సమావేశంలో సైబర్ నేరస్థులపై కఠిన చర్యలు చేపట్టడం, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించే అంశాలపై చర్చించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం డీఐజీ తన కార్యాలయంలో వివిధ విభాగాలకు సంబంధించిన పెండింగ్ ఫైళ్లు, కేసుల పురోగతిని సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న దర్యాప్తులు, పరిపాలనా అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఐజీ కార్యాలయ సూపరింటెండెంట్ కౌసల్య, సీసీ వేణు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భగత్‌నగర్ దోపిడీ బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఏఐఎంఐఎం నాయకులు..



**కరీంనగర్ టౌన్ మన జనప్రగతి జులై 26 :-** కరీంనగర్ నగరంలోని భగత్‌నగర్‌లో ఇటీవల దోపిడీకి గురైన బాధిత కుటుంబాన్ని ఏఐఎంఐఎం పార్టీ నాయకులు ఆదివారం పరామర్శించారు. మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఏఐఎంఐఎం టౌన్ జనరల్ సెక్రటరీ బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీ & 61వ డివిజన్ కార్పొరేటర్ అతీఫ్ అతీనా, 65వ డివిజన్ కార్పొరేటర్ మొహ్సిన్ మొహియుద్దీన్, ఏఐఎంఐఎం డివిజన్ జనరల్ సెక్రటరీ అజహర్ దబీర్, 65వ డివిజన్ అధ్యక్షుడు అజర్ దబీర్, 66వ డివిజన్ అధ్యక్షుడు ఎస్‌కే సమీ, 19వ డివిజన్ అధ్యక్షుడు మహ్మద్ యాకూబ్ ఖాన్, సుధాకర్ అన్నా, ఇజాజ్ ఖురేషీతో పాటు ఏఐఎంఐఎం క్రియాశీల సభ్యులు, డివిజన్ అధ్యక్షులు బాధితుని నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రతినిధి బృందం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తమ ప్రగాఢ సంఘీభావాన్ని తెలియజేసింది. ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి అవసరమైన అన్ని విధాల సహాయం, మద్దతు అందించేందుకు ఏఐఎంఐఎం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నాయకులు హామీ ఇచ్చారు. అదేవిధంగా, బాధిత కుటుంబానికి అల్లాహ్ ఓర్పు, ధైర్యాన్ని ప్రసాదించాలని, వారిని తన రక్షణలో ఉంచాలని, ఈ ఘటనకు పాల్పడిన దోషులను వీలైనంత త్వరగా చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించాలని నాయకులు ఆకాంక్షించారు.



# ప్రతి ఓటు విలువైనదే..

**ప్రజలకు అండగా ఎస్ఐఆర్ సహాయక కేంద్రం**

**57వ డివిజన్‌లో సజావుగా సాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ**

**ప్రతి ఓటు పరిరక్షణే లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో రుద్రగాని మాధవరావు సేవలు.. అభినందిస్తున్న స్థానికులు**




**ఖమ్మం ప్రతినిధి, మన జనప్రగతి జులై 26 :-** ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటు అమూల్యమైనదనే భావనతో, ఏ ఒక్క అర్హత కలిగిన ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా, ప్రతి ఒక్కరికీ అవసరమైన సహాయం అందించాలనే లక్ష్యంతో ఖమ్మం నగరంలోని 57వ డివిజన్‌లో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమం సజావుగా కొనసాగుతోంది. ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ ఓటర్ల సమస్యలను పరిష్కరిస్తున్న 57వ డివిజన్ శక్తి కేంద్ర ఇన్‌చార్జి, ఖమ్మం టూ టౌన్ ప్రధాన కార్యదర్శి రుద్రగాని మాధవరావు సేవలు స్థానికుల ప్రశంసలు అందుకుంటున్నాయి. భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు సూచనల మేరకు, రాష్ట్ర నాయకులు తాండ్ర వినోదరావు ఆధ్వర్యంలో, ఖమ్మం నగర అధ్యక్షులు వెంకటనారాయణ అధ్యక్షతన రెండో పట్టణ పరిధిలో నాలుగో రోజు ఆదివారం ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రుద్రగాని మాధవరావు పర్యవేక్షణలో పోలింగ్ బూత్ నంబర్ 111 వద్ద ప్రత్యేక ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి, ఓటర్లకు అవసరమైన సూచనలు, సహాయ సహకారాలు అందించారు. ఈ సందర్భంగా రుద్రగాని మాధవరావు మాట్లాడుతూ... ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు కీలకమని, ఏ ఒక్క ఓటు కూడా రిజెక్ట్ కాకుండా ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో కొనసాగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ, అవసరమైన దరఖాస్తుల ప్రక్రియలోనూ సహకారం అందిస్తున్నామని చెప్పారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం వల్ల డివిజన్ ప్రజలు సులభంగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసుకునే అవకాశం లభిస్తోందని, ప్రతి ఓటరికి అందుబాటులో ఉంటూ చేస్తున్న రుద్రగాని మాధవరావు సేవలు అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ-2 అఖిల్, పోలింగ్ బూత్ నంబర్ 112 అధ్యక్షులు సతీష్, అంజి, నరసింహారావు తదితరులు పాల్గొని ఓటర్లకు సహాయ సహకారాలు అందించారు. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి ఓటును కాపాడాలనే సంకల్పంతో కొనసాగుతున్న ఈ కార్యక్రమం 57వ డివిజన్‌లో ప్రజల నుంచి మంచి స్పందనను పొందుతోంది.

# త్వరలో ఆప్కో ఎన్నికలు





● రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత ● చేనేత సహకార సంఘ ఎన్నికలు జరుపుతాం ● అర్హులందరికీ నేతన్న సేవలో...ఆర్థిక సాయం ● నేతన్నల సంక్షేమమే లక్ష్యంగా కూటమి పాలన ● ప్రగడ కోటయ్య స్ఫూర్తితో చేనేత రంగ అభివృద్ధి ● చేనేతలకు ఎప్పుడూ సీఎం చంద్రబాబు పాలన స్వర్ణయుగమే ● చేనేతలను మోసగించిన జగన్ ● వైసీపీ కార్యకర్తలకు నేతన్న నేస్తం నిధులు: మంత్రి సవిత మండిపాటు ● చీరాలలో ఘనంగా ప్రగడ కోటయ్య రాష్ట్ర జయంతి వేడుకలు

● ప్రగడ కోటయ్య కుటుంబీకులకు ఘన సత్కారం

**చీరాల/బాపట్ల మన జనప్రగతి జూలై 26:–** త్వరలో చేనేత సహకార సంఘాలతో పాటు ఆప్కో ఎన్నికలు కూడా నిర్వహించనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ప్రకటించారు. అర్హులైన నేతన్నలందరికీ నేతన్న సేవలో పథకం కింద రూ.25 వేల ఆర్థిక సాయం అందించనున్నామన్నారు. నేతన్నల సంక్షేమానికి సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. సీఎం చంద్రబాబు పాలన ఎప్పుడూ చేనేతలకు స్వర్ణయుగమేనన్నారు. గత వైసీపీ ప్రభుత్వం అనర్హులకు కూడా నేతన్న నేస్తం పేరుతో ఆర్థిక సాయమందించిందని విమర్శించారు. ప్రజాబంధు ప్రగడ కోటయ్య జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తూ... ఆయన చేనేత రంగానికి చేసిన సేవలను భావితరాలకు తెలియజేస్తోందన్నారు. చీరాలలోని పద్మశాలీ కల్యాణ మండపంలో ప్రగడ కోటయ్య రాష్ట్ర స్థాయి జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య, ఎమ్మెల్సీ పోతుల సునీత, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, కమిషనర్ రేఖారాణి, బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తో కలిసి మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి ప్రజాబంధు ప్రగడ కోటయ్య చేసిన సేవలు మంత్రి సవిత గుర్తు చేశారు. నేతన్నల సమస్యల పరిష్కారానికి ప్రగడ కోటయ్య తుది శ్వాస విడిచేవరకూ పోరాడారన్నారు. ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీ, రాజ్యసభ సభ్యునిగా చట్టసభల్లో చేనేతల వాణిని వినిపించారన్నారు. నాలుగు చేనేత సత్యాగ్రహాలను నిర్వహించిన పోరాట యోధుడని కొనియాడారు. ఆనాటి ప్రధాని జవహర్ నెహ్రూతో చీరాల స్పిన్నింగ్ మిల్లుకు శంకుస్థాపన చేయించారన్నారు. ప్రగడ కోటయ్య స్ఫూర్తితో అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారనారు. ప్రజాబంధు కోటయ్య సేవలను భావి తరాలకు తెలియజేయాలన్న ఉద్దేశంతో ఆయన జయంతిని సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ రాష్ట్ర పండుగగా నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేశారన్నారు. చీరాలలో ప్రగడ కోటయ్య రాష్ట్రస్థాయి జయంతిని నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. చేనేతల ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా కోటయ్య జయంతిని కూటమి ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోందని మంత్రి సవిత తెలిపారు.

**త్వరలో ఆప్కో సహా చేనేత సహకార సంఘాల ఎన్నికలు**

రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్ని మంత్రి సవిత తెలిపారు. చేనేత సహకార సంఘాల బలోపేతంపై ఆయన దృష్టి సారించారన్నారు. త్వరలోనే చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించేలా చర్యలు చేపట్టామన్నారు. తరవాత ఆప్కో ఎన్నికలు నిర్వహించాలని ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. చేనేత సహకార సంఘాలు బలోపేతమైతే నేతన్నలకు, కార్మికులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. చేనేత సహకార సంఘాల బకాయిలను సైతం చెల్లిస్తూ వస్తున్నామని తెలిపారు.

**చేనేతలకు జగన్ మోసం**

ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్... చేనేతలకు తీవ్రంగా మోసగించారని మంత్రి సవిత మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వం నేతన్న నేస్తం పథకాన్ని ఇష్టారాజ్యంగా అమలుచేసిందని విమర్శించారు. ఆనాటి టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్నింటినీ రద్దు చేసి, కేవలం నేతన్న నేస్తం పథకం మాత్రమే అమలుచేసిందన్నారు. ఈ పథకం కింద అర్హులతో పాటు వైసీపీకి చెందిన ఫేక్ చేనేతలకు కూడా నేతన్న నేస్తం పథకం కింద ఆర్థిక సాయంతో పాటు పెన్షన్లు అందించిందన్నారు. సీఎంచంద్రబాబునాయుడు ఎప్పుడు కూడా చేనేతలకు స్వర్ణయుగమేనన్నారు. 2014–19లో ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా చేనేతలకు మేలు చేసేలా పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత చేనేతలకు చేయూతగా నిలుస్తున్నామని తెలిపారు.

**ప్రగడ కోటయ్య కుటుంబీలకు ఘన సత్కారం**

అంతకుముందు కార్యక్రమం ప్రారంభం సందర్భంగా, ప్రజాబంధు ప్రగడ కోటయ్య విగ్రహానికి మంత్రి సవిత పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన ప్రగడ కోటయ్య తనయుడు వెంకటశేషసయిన,కోడలు పద్మావతి, కుమార్తెను, అల్లుడిని, ఇతర కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు. మంత్రి సవితను స్థానిక ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య, ఎమ్మెల్సీ పోతుల సునీత, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, కమిషనర్ రేఖారాణి, బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేషన్ ఛైర్మన్లు నందం అబద్దయ్య, చిలకలపూడి పాపారావు, పలువురు ప్రజాప్రతినిధులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జి.ధనుంజయరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో నేతన్నలు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి రూ.20 వేల కోట్లు కేటాయించాలి

**- ముఖ్యమంత్రి చంద్రబాబుకు సీపీఐ జిల్లా సమితి వినతిపత్రం**

**పత్తికొండ మన జనప్రగతి జూలై 26:–** కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి రూ.20 వేల కోట్లు కేటాయించి పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) కర్నూలు జిల్లా సమితి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వినతిపత్రం సమర్పించింది.వినతిపత్రంలో రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన జిల్లాల్లో కర్నూలు ఒకటిగా ఉందని, సాగునీరు, తాగునీరు, ఉపాధి అవకాశాల కొరతతో ప్రజలు వలసలు వెళ్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో వేదవతి, గుండ్రేవుల రిజర్వాయర్, ఆర్డీఎస్ కుడి కాలువ, హంద్రీనీవా ప్రధాన కాలువ కింద ఆయకట్టు స్థిరీకరణ పనులను పూర్తి చేస్తామని ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలో వేదవతి, గుండ్రేవుల రిజర్వాయర్, ఆర్డీఎస్ కుడి కాలువ, హంద్రీనీవా ప్రధాన కాలువ కింద ఉన్న రిజర్వాయర్లు, పంట కాలువల నిర్మాణానికి వెంటనే నిధులు కేటాయించాలని కోరారు. ఆస్పరి మండలాన్ని వేదవతి ప్రాజెక్టు పరిధిలోకి చేర్చి సాగు, తాగునీరు అందించడంతో పాటు హంద్రీనీవా ద్వారా చెరువులను నింపాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ఆలూరు నియోజకవర్గంలోని నగరడోన రిజర్వాయర్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని, ఎమ్మిగనూరుఆదోని ప్రాంతాల్లో టెక్స్టైల్ పార్క్, ఆలూరు ప్రాంతంలో జింకల పార్క్, ఆదోనిలో మైనింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. ఓర్వకల్లు పారిశ్రామిక హబ్‌లో 75 శాతం ఉద్యోగాలను ఉమ్మడి కర్నూలు జిల్లా యువతకు కేటాయించాలని, జిల్లాలో కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయాలని, గాలిమర్లు, సోలార్ కంపెనీలకు భూములు ఇచ్చిన రైతులకు మూడేళ్లకోసారి లీజు ఒప్పందం పునరుద్ధరించి కనీసం ఎకరాకు రూ.50 వేల చెల్లింపును నిర్ధారించాలని కోరారు. ఆదోనిలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను త్వరగా పూర్తి చేసి తరగతులు ప్రారంభించడంతో పాటు పందికోన రిజర్వాయర్‌కు సంబంధించిన కాలువలు, అండర్‌గ్రౌండ్ పైప్‌లైన్ పనులకు నిధులు మంజూరు చేసి వెంటనే ప్రారంభించాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.

## పిజిఆర్ఎస్ సేవలపై పై క్యూ.ఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయండి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప,మన జనప్రగతి జూలై 26 :–** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) ద్వారా అందుతున్న సేవలపై ప్రజలు తమ స్పందన తెలియజేయాలని జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా మరింత పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతర అభిప్రాయ సేకరణ చేసి ప్రజల సంతృప్తి స్థాయిని మెరుగుపరచడం, వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను కోరుతుందన్నారు. పిజిఆర్ఎస్ కేంద్రాలను సందర్శించే పౌరుల నుండి అభిప్రాయాన్ని సేకరించేందుకు జిల్లా, మండల స్థాయి పిజిఆర్ఎస్ కేంద్రాలలో, వివిధ మాధ్యమాల్లో ప్రజల అభిప్రాయ సేకరణకు క్యూ ఆర్ కోడ్‌ను ప్రదర్శించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. జిల్లా, మండల స్థాయి పిజిఆర్ఎస్ కేంద్రాల ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలలో ప్రజలకు స్పష్టంగా కనిపించేలా క్యూ.ఆర్ కోడ్ ప్రముఖంగా ప్రదర్శించాలని ఆదేశించారు. క్యూ. ఆర్ కోడ్‌ను స్పష్టంగా, కంటికి కనిపించే పరిమాణంలో ముద్రించి, ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పౌరులు పిజిఆర్ఎస్ సేవలను పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్‌ల ద్వారా క్యూ.ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాన్ని తెలియజేయవచ్చన్నారు. . ఎక్కువ సంఖ్యలో పౌరులు భాగస్వామ్యం అయ్యే విధంగా నోటీసు బోర్డులు, హెల్ప్ డెస్కులు, ఫిర్యాదుల కౌంటర్లు, తదితర ప్రదేశాల్లో పెట్టాలని కలెక్టర్ సూచించారు. క్యూ.ఆర్ కోడ్ ప్రజల స్పందన అధికారిక పి.జి.ఆర్.ఎస్ పోర్టల్ https://pgrs.ap.gov.in/Home/QRGrievance Feedback కు చేరుతుందని అన్నారు. ఆర్జీల స్థితిగతులు తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ ను వినియోగించుకోవాలని, తమ అభిప్రాయాలను తెలియజేస్తూ మరింత మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రతీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, మండల కార్యాలయాల్లోనూ నిర్వహించే పి.జి.ఆర్.ఎస్ లో అర్జీలు అందించండి, వాటిపై మీ స్పందన క్యూ.ఆర్ కోడ్ ద్వారా తెలియజేయండి అని కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




## పేదలకు బసవతారకం హాస్పిటల్ అండ: మంత్రి కందుల దుర్గేష్

**నిడదవోలు మన జనప్రగతి జూలై 26:–** పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రపంచస్థాయి క్యాన్సర్ వైద్యం అందిస్తున్న బసవతారకం ఇండో–అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ నిజమైన గుండె ధైర్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.నిడదవోలు రూరల్ మండలం సమిశ్రగూడెంలో బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ఆయన సందర్శించి వైద్య సదుపాయాలను పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు.వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా బాధితులపై ఆర్థిక, మానసిక భారం తగ్గుతుందని మంత్రి తెలిపారు. డిజిటల్ మామోగ్రఫీ, అల్ట్రాసౌండ్, డిజిటల్ ఎక్స్–రే వంటి ఆధునిక పరికరాలతో కూడిన మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సుల ద్వారా గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు సేవలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు, వైద్య బృందం, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## ప్రతి ఏటా రాష్ట్రవ్యాప్తంగా ‘తెలుగు మహోత్సవం: మంత్రి కందుల దుర్గేష్



**అమరావతి,మన జనప్రగతి జూలై 26:–** తెలుగు భాష, సంస్కృతి వైభవాన్ని ప్రపంచానికి చాటేలా ప్రతి ఏడాది రాష్ట్రవ్యాప్తంగా లి‘తెలుగు మహోత్సవం‘లి నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.గుంటూరు జిల్లా ఉండవల్లి గుహల వద్ద రెండు రోజుల పాటు నిర్వహించిన తెలుగు మహోత్సవం ముగింపులో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగు భాషాభివృద్ధికి కృషి చేసిన కవులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను సన్మానించారు. జానపద కళారూపాలు, కాలిగ్రఫీ, తోలుబొమ్మలాట వంటి ప్రదర్శనలను వీక్షించారు. మంత్రి మాట్లాడుతూ, మాతృభాషలోనే విద్యార్థుల్లో సృజనాత్మకత, సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తెలుగు భాషా పరిరక్షణ, సాహిత్య సంరక్షణ, జానపద కళల పునరుద్ధరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. త్వరలో నంది నాటకోత్సవాలు నిర్వహిస్తామని, ఆగస్టు 4న మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలు, ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, ఏపీ సృజనాత్మక, సాంస్కృతిక సమితి ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి, భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జున రావు పాల్గొని తెలుగు భాష పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినందించారు. చివరగా ప్రముఖ గాయని శోభరాజ్ అన్నమయ్య కీర్తనలతో అలరించారు.

## సైకిళ్ల పండుగకు సర్వం సిద్ధం.. నేడు 7 వేల మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్లు



**నెల్లూరు, మన జనప్రగతి జూలై 26:–** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కోసం నిర్వహిస్తున్న “సైకిళ్ల పండుగ”కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. నెల్లూరులోని వి.ఆర్. మున్సిపల్ హైస్కూల్ మైదానంలో నేడు సాయంత్రం జరిగే ఈ కార్యక్రమంలో తొలి విడతగా 8,9,10 తరగతులు చదువుతున్న సుమారు 7 వేల మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత సైకిళ్లను అందజేయనున్నారు.కార్యక్రమ ఏర్పాట్లను రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తన సతీమణి పొంగూరు రమాదేవి, కుమార్తె షరణితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ.. ఏర్పాట్లను పరిశీలించేందుకు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చినట్లు తెలిపారు. మనవళ్లు కార్యక్రమం గురించి అడగడంతో ఇది “సైకిళ్ల పండుగ” అని వివరించినట్లు చెప్పారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రాకపోకల భారం తగ్గించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. నాణ్యమైన హీరో కంపెనీ సైకిళ్లను ప్రత్యేకంగా తయారు చేయించి పంపిణీ చేస్తున్నామని చెప్పారు. చిన్నప్పుడు చదువుకోవడానికి ఎదురైన ఇబ్బందులు నేటి విద్యార్థులు ఎదుర్కోకూడదనే ఆలోచనతో నారాయణ సార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు.నేడు సాయంత్రం 4 గంటలకు వి.ఆర్. మున్సిపల్ హైస్కూల్ మైదానంలో జరిగే ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఉచిత సైకిళ్లను పంపిణీ చేయనున్నారు.



PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174